గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 313 :: హైదరాబాద్ 15-12-1960 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

భావనగర్ కాంగ్రెసుకు 3 అధికారతీర్మానాలు

న్యూఢిల్లీ, డిసెం 14: వచ్చే నెలలో భావనగర్‌లో కాంగ్రెసు మహాసభ జరగనున్న దృష్ట్యా అధికార తీర్మానాల్ని రూపొందించడానికి డిసెంబర్ 17, 18 తేదీలలో యిక్కడ సమావేశమౌతున్న కాంగ్రెసు కార్యవర్గం విదేశీ విధానం, ఆర్థికాభివృద్ధిని గురించి ప్రధానముగా చర్చిస్తుంది. వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికలాటి సంస్థాగత వ్యవహారాలతోసహా మూడు అధికార తీర్మానాలు భావనగర్ కాంగ్రెసుకు ముఖ్యముగా రూపొందించబడుతాయట. కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు మైసూరు మంత్రివర్గ కలతల పరిశీలనకు డిసెంబర్ 17 న సమావేశమౌతుందని ప్రభావించబడుతున్నది.

శాశ్వతంగా రాయలసీమ క్షామనివారణ

న్యూఢిల్లీ, డిసెం 14: వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడు లోకసభలో శ్రీ రామిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలలో శాశ్వతమైన క్షామనివారణపనుల విషయమై పరిశీలించాలని తన శాఖలోని ఒక నిపుణుడు కోరబడినాడన్నారు. ఈ అంశాన్ని పరిశీలించి కేంద్రానికి ఒక నివేదికను సమర్పించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కూడ కోరబడింది. నీటిపారుదలకు గ్రామీణ విద్యుచ్ఛక్తి విషయమై కూడ పథకాల్ని సమర్పించమని రాష్ట్రాల్ని కోరామన్నారు. ఈ సమస్యనూ నిపుణులు పరిశీలిస్తున్నారు. కరువు ప్రాంతాలలోని మైనర్ ఇరిగేషన్ అదనపు పథకాలకు రు. 1 కోటి రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా యివ్వబడింది.

రష్యానికి ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు ఎక్కువగ కావాలి

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ పాలన

రాజస్థాన్‌లోకన్నా కొన్ని అంశాల్లో మిన్నగా ఉన్నదని శ్రీ సాహె

హైద్రాబాద్, డిసెం 14

ఒకటి రెండుపంచాయత్‌లలో తప్ప ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విజయవంతంగానే అమలుజరుగుతున్నదని పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ రఘువీర్ సాహె ఎం. పి. ఇక్కడ అభిప్రాయ పడినారు.

గ్రామీణ ప్రజలనుండి అనధికారుల పరిపాలనకు చాలానే ప్రోత్సాహము అభిస్తున్నదని జిల్లాకలక్టర్లకు మారుపరిషత్తుల చైర్‌మన్‌లే పరిషత్తుస్థాయిండింగ్ కమిటీల సమావేశాలకు అధ్యక్షత వహించాలన్న జిలీయమైన అభిప్రాయం కన్పిస్తున్నదని వీరన్నారు.

జిల్లా సెలక్షన్ కమిటీలకు ఇద్దరు అధికారసభ్యులను నేయడం పైగూడా ప్రజలలో విమర్శ కాన్పిస్తున్నది.

ఈ పార్లమెంటరీ ప్రతినిధివర్గంలో 8 మంది సభ్యులున్నారు. వారిలో శ్రీ హెచ్. సి. పెడా ఒకరు. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్‌లలో జిల్లాపరిషత్‌లు పంచాయత్ సమితుల పాలనను పరిశీలించుటకై ఈటీమును వినియోగించినది. రాజస్థాన్‌నుండి ఈ పార్లమెంటరీప్రతినిధి వర్గంఆంధ్రప్రదేశ్ పరర్యటనకువచ్చినది.

అనంతపురం చిత్తూరువిశాఖపట్టణం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణ, గుంటూరు, నెల్లూరులలో ప్రతినిధి వర్గం పర్యటించి స్థానికనాయకులకలసి ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై వారి అభిప్రాయాల గ్రహించినది. జిల్లా కలక్టర్లు పరిషత్‌లు పంచాయత్ సమితుల చైర్మన్‌లనుగూడాకలసినది. ఒకటి రెండు పంచాయతీలలో తప్ప ఎక్కడా పొరుపులు కానరాలేదని పంచాయతీల పాలన సక్రమంగానే సాగుతున్నదని శ్రీ సాహె తెలిపారు. ఇంకా ఈ వివరాల గూడా ఇచ్చారు:

రాజస్థాన్‌లో ఈ స్థానిక సంస్థలకు పన్నులు వేసే వసూలు చేసే అధికారాలు గూడా ఇవ్వబడినవి. అక్కడ ఆంధ్రలోవలెశాఖ జిల్లాపరిషత్ స్థాయీ సంఘాలకు జిల్లా పరిషత్ అధ్యక్షులే అధ్యక్షత వహిస్తారు. రాజస్థాన్‌లో పర్యవేక్షణ మరియు సలహా అధికారాలు పీఠికి ఉంటే ఆంధ్రలో ఎగ్జిక్యూటివ్ అధికారాలుగూడా ఇవ్వబడినవి. ఆంధ్రప్రదేశ్ ఈవిషయంలో పురోగామిగా ఉన్నది. జిల్లా పరిషత్ అధ్యక్షులు కలక్టర్లు ఇతర అధికార్లు సహకార సుహృద్భావాలతో పని చేస్తున్నారు.

కుటుంబనియంత్రణ

శ్రీ పి. వి. జి. రాజు రేడియో ప్రసంగం

హైద్రాబాదు, డిసెం 14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి, శ్రీ పి. వి. జి. రాజు "కుటుంబనియంత్రణ" అన్న విషయాన్ని గురించి ఇంగ్లీషులో చేసే ప్రసంగాన్ని ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం యీనెల 17వ తేదీ శనివారం రాత్రి 8 గం. 45 ని. ప్రసారం చేస్తుంది. ఈ ప్రసంగాన్ని హైద్రాబాదు "ఎ" "బి" మీటర్ల పైవిన వచ్చును.

ఇవ్వజూపిన ఆచార్య హోదా నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెం 14

మైసూరు సభ్యుడు శ్రీ కె. ఆచార్ నేడు లోకసభలో స్పీకర్ యివ్వజూపిన "ఆచార్య" బిరుదును నిరాకరించారు.

హిందీలో ఆచార్ అంటే అవకాశ అనేఅర్థం ఉన్నందున స్పీకర్ శ్రీ అయ్యంగార్ "మీ పేరును మార్చుకోండి, లేదా మిమ్మల్ని ఆచార్య అని పిలుస్తాను" అన్నారు.

సభ్యుడు: నన్ను ఆచార్య అంటే మరో ఆచార్య (కృపలాని) తో చిక్కువస్తుంది.

అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మదినం

వచ్చే మార్చిలో స్మారక చిహ్నాల్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాదు, డిసెం 14

అమరజీవి పొట్టి శ్రీరాములు 60వ జన్మదినోత్సవాన్ని వైభవంగా జరుపుకోవాలని, అన్ని ప్రదేశాలలో ఆయనకు తగిన స్మారక చిహ్నాల్ని నెలకొల్పాలని జన్మదినోత్సవకమిటీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఆంధ్రప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వచ్చే మార్చిలో స్వర్గీయ శ్రీరాములు 60 వ జన్మదినోత్సవం జరుగుతుంది. ఆ సందర్భంలో ఆ మహనీయుని జీవితంలోని అన్ని అంశాలపై ఒక సంచికను ప్రచురించాలని ఉత్సవ కమిటీ సంకల్పించినది. ఆయన గురించిన సమాచారంగల వారు ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కన్వీనర్ శ్రీ ప్రభాకర్‌జీకి అందజేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశ్రమల్ని నెలకొల్పే నాటికి సాంకేతిక నిపుణుల కొరత ఉండరాదని ముఖ్యమంత్రి

కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామాలు

గజ్వేలు తాలూకాలో

గజ్వేల్, డిసెం 14

గజవెల్లి తాలూకాలో కమ్యూనిస్టుపార్టీకి బలమయిన కేంద్రంగా వుండిన పీర్లపల్లి గ్రామానికి చెందిన సభ్యులు యావన్మంది కమ్యూనిస్టు పార్టీకి రాజీనామానిచ్చి కాంగ్రెస్‌లో చేరారు. శ్రీయుతులు బాలకిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి, చిట్యాల రాంరెడ్డి, యెర్ర యెల్లయ్య, దొయ్యల నర్సయ్య, రాజన్నల సత్తయ్య, శ్రీ పతి చంద్రయ్య, శ్రీపతి పర్వయ్య, తుమ్మల చంద్రయ్య, నీల నర్సయ్య, జైరపాక సాయిలు, తోట గాల్ రెడ్డి తమ రాజీనామా పత్రంలో యిలా పేర్కొన్నారు. పది సంవత్సరాల నుండి పార్టీలో వుంటూ జైలుకువెళ్ళిన. మేము పేద రైతాంగానికి అండగా నిలిచి వుండగా శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి మరియు కేశిరెడ్డి మల్లారెడ్డి గారలు పెత్తందార్లకు ఏజంట్లుగా పని జేయటంవల్ల విసిగి వేసారి యిక కమ్యూనిస్టుపార్టీలో ఉండలేక కాంగ్రెసులో చేరుటకు నిర్ణయించుకున్నాము" గ్రామ సర్పంచ్‌గా వుండిన మల్లారెడ్డిపైన అవిశ్వాస తీర్మానముకూడా ఆమోదింపబడినది. దీనితో తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ తుడుచుకు పోయినట్లేనని గజ్వేల్ పంచాయతీసమితి అధ్యక్షులు తెలియజేస్తున్నారు.

కానున్న యు. ఎస్. రక్షణ కార్యదర్శి

వాషింగ్‌టన్, డిసెం 14

అమెరికాకు అధ్యక్షునిగా ఎన్నుకోబడిన జాన్ కెన్నెడి రక్షణ శాఖ కార్యదర్శిగా రాబర్ట్ మెక్‌నమారాను నియమించాడు.

గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ శ్రీమతి లలితాసచార్ విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల పర్యటనను ముగించుకొని బుధవారం హైద్రాబాదుకు తిరిగి వచ్చారు.

విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రంపట్ల అభిరుచిని పెంపొందించడానికి శాశ్వతమైన 'మ్యూజియం' నెలకొల్పాలని కూడ శ్రీ సంజీవయ్య సూచన

హైద్రాబాద్, డిసెం 14

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయంత్రం విశ్వవిద్యాలయ సైన్సు కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన విజ్ఞాన శాస్త్రప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రానికి ఎక్కువమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నేడవసరమన్నారు. ఈ విషయమై ఇతర దేశాలకంటె వెనుకబడిన భారతదేశం పురోగమించి పారిశ్రామికం కావడానికిగాను శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

రేపటినుండి మూడురోజులపాటు యీ ప్రదర్శనం ఉంటుంది. యువజనులలో శాస్త్రంపట్ల శ్రద్ధను పెంపొందించే ఆశయంతో యిది ఏర్పాటు చేయబడింది. వృక్ష, జంతు, రసాయనిక, భూగర్భ, పదార్థ విజ్ఞాన, గణిత శాస్త్రాలు, కెమికల్ టెక్నాలజీలకు సంబంధించిన అనేక వందల వస్తువులు ప్రదర్శనలో ఉన్నవి.

ముఖ్యమంత్రి తన ప్రారంభోపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా చాల వెనుకబడి ఉన్నదనీ, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చాల ఆందోళనను కలిగిస్తున్నదని అన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికితీవ్రప్రయత్నాలు జరుగుతున్నవి. పరిశ్రమలు పెంపొందే సమయానికిశిక్షితులైనవారికొరత లేకుండ ఉండడానికై అనేక మంది పోలిటెక్నీషియన్లు, ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో నెలకొల్పబడినవి.

ముఖ్యమంత్రి యీ ప్రదర్శన నిర్వాహకుల్ని అభినందిస్తూ శాశ్వతమైన విజ్ఞానశాస్త్ర మ్యూజియంను నెలకొల్పాలని సూచించారు. అలా చేస్తే యువజనులలో శాస్త్రాలపట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు.

అంతకు ముందు వైస్ ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి తన అధ్యక్షోపన్యాసములో ఉన్నతవిద్య పట్ల ఎక్కువ శ్రద్ధ వహించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్రాలు ప్రాథమిక మాధ్యమిక విద్యపట్లనే ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నవన్నారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఎక్కువ ఆర్థిక సహాయంచేసి ఉన్నత విద్యను ప్రోత్సహిస్తేనే దేశం బలపడుతుందన్నారు.

విశ్వవిద్యాలయ సైన్సుకళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్. వి. సుబ్బారావు ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ విద్యార్థుల ప్రయోజనార్థం ఒకసైన్సు మ్యూజియంను కేంద్ర గ్రాంటుతో ఏర్పాటుచేయాలని కళాశాల సంకల్పిస్తున్నదన్నారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ నవీన చంద్ర వందన సమర్పణం గావించారు.

హైద్రాబాదులో భారీఎలక్ట్రికల్ ఫ్యాక్టరీ

నెలకొల్పబడగలదని ముఖ్యమంత్రి ఆశాభావం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్న సాయంత్రం సినీనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు బహుజన ట్రస్టు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్మించదలచిన భారీవిద్యుత్ పరికరాలఫ్యాక్టరీ హైద్రాబాద్ సమీపంలోని లింగంపల్లిలో ఏర్పాటుకాగలదనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఇంకా ఎరువుల ఫ్యాక్టరీ, కాగితంమిల్లు కూడా రాష్ట్రంలో నర్పడగలవన్నారు.

ముఖ్యమంత్రికి, శ్రీ రేలంగికి బహుజన ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీ గౌతు లచ్చన్న (ఎం.ఎల్.ఏ.) స్వాగతము చెబుతూ స్వాతంత్ర్యంవచ్చి 18 సంవత్సరాలయినా వెనుకబడినజాతుల వారి స్థితిలో మార్పేమీ రానందుకు విచారం వ్యక్తం చేశారు.

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ కూడ హరిజనులు, వెనుకబడిన వర్గాల పట్ల సవతితల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు.

శ్రీ రేలంగి సమాధానమిస్తూ రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలు ఏర్పడితేనే ప్రజలు అభివృద్ధి చెందగలరనీ దురదృష్టవశాత్తు ఆంధ్రులు తమలో తగవులుమూలంగా అన్నీ కోల్పోతున్నారనీ అన్నారు. కేంద్ర రంగంలో రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలు రాకపోవడమంటే దానికిసంబంధించిన మంత్రి కేంద్రానికి నచ్చచెప్పక పోవటమే కారణమనికూడాఆయనన్నారు.

ఆసియాదేశాల అభివృద్ధికి శాంతి అవసరం

ఒకరికొకరు భద్రతపై హామీ యివ్వాలని అయూబ్‌ఖాన్

టోకియో, డిసెం 14

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆసియాదేశాలు అభివృద్ధి కావడానికి శాంతి అవసరమని నేడిక్కడ జపాన్ విదేశీ విలేకరులు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భముగా మాట్లాడుతూ అన్నాడు.

తమ ప్రయోజనాల పరిరక్షణకు చిన్నచిన్న ఆసియాదేశాలు దగ్గరగా రావాలన్నాడు.

భారత-చైనాల మధ్య, భారత-పాకిస్తాన్‌ల మధ్య తగవులున్నంతకాలం ఆసియాలో శాంతి సాధ్యము కాదన్నాడు. మాకు శాంతి మైత్రి కావాలని అయూబ్‌ఖాన్ అన్నాడు. ఒకదేశం మరోదేశానికి భద్రతాహామీ యిస్తే ఒకరి కొకరు సహకరించుకోవచ్చు నన్నాడు. ఈదేశాల సమస్యలు ఒక్కటే.

"నేనే భారతదేశ అధిపతిగాఉంటే ఈ హామీయిచ్చి సైన్యాన్ని 50శాతం తగ్గించేవాడిని. అంటే 32 కోట్ల డాలర్ల ఖర్చు తగ్గించడమన్నమాట" అని అయూబ్‌ఖాన్ అన్నాడు.

భారత సైనిక కళాశాలలో ప్రవేశాలు

హైద్రాబాద్, డిసెం 14

డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ భారత సైనిక కళాశాలలో జాలుర ప్రవేశానికి రాతపోటీ పరీక్షలు హైద్రాబాదులో 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరుగుతాయి.

నిర్ణీత ఫారములపైదరఖాస్తులు వ్రాసి రెండు ప్రతులను ఆయా జిల్లా కలెక్టర్లద్వారా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను కార్యదర్శికి 1961 జనవరి 15 వ తేదీవరకు పంపించాలి. దరఖాస్తులతోపాటు అవసరమైన సర్టిఫికెట్లను జోడించాలి. అభ్యర్థుల తలిదండ్రులు లేదాసంరక్షకులు సాధారణంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నవారైవుండాలి. అభ్యర్థుల వయస్సు 1961 జూలై 1వ తేదీనాటికి 11 సంవత్సరాలు పూర్తయి 12 సంవత్సరాలు దాటకుండావుండాలి దరఖాస్తుఫారాలను,ఇతరవివరాలను హైద్రాబాదు, జూబ్లీహిల్స్‌లో "మహాభూపాల్ మంజిల్"లోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను కార్యాలయం నుంచి పొందవచ్చును.

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

హెచ్. ఎస్. సి. సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు రేపటి పత్రికలలో ప్రకటించబడును.

ఎం. ఎన్. రాయ్ సతీమణి ఘోరహత్య

డెహ్రాడూన్, డిసెం 14

రేడికల్ హుమనిస్టు ఉద్యమ నాయకుడు స్వర్గీయ ఎం. ఎన్. రాయ్ సతీమణి శ్రీమతి అలెన్ రాయ్ నేటి తెల్లవారు జామున తనయింట విచిత్ర పరిస్థితులలో కూనీ చేయబడిఉంది. ఆమె మృత దేహం రక్తసముద్రంలో డ్రాయింగ్ రూపంలో పడిఉంది.

ఆమెరికా స్త్రీఅయిన శ్రీమతి రాయ్ (52) తనభర్త ప్రసంగాలు,రచనలు- ప్రచురణశాఖని ప్రచురించాలని ప్రయత్నిస్తున్నారు. దానికయి ఆమె భారతప్రభుత్వం, రాక్‌ఫెల్లర్ సంస్థ నుండి గ్రాంటును పొందినది.

సైకిల్‌పై వెడుతూ ఆకస్మిక మరణం!

హైద్రాబాద్, డిసెం 14

నాంపల్లి ప్రభుత్వ డిస్పెన్సరీలో పనిచేస్తున్న 8వ సంవత్సరాల చప్రాసీ సయద్ అమీరుద్దీన్ సైకిల్‌పై వెడుతూ ఆబిడ్స్‌వద్ద నేటి మధ్యాహ్నం చనిపోయాడు.

ఓరియంట్ హోటల్ వద్ద అతనికి మైకంవచ్చి సైకిల్ దిగాడు. ఆ వెంటనే పేవ్‌మెంట్ మీదపడిపోయాడు.

మూడవ ఆర్థికకమిషన్ తొలి సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 14

డిసెంబరు 2 వ తేదీనాటి ఉత్తర్వు ద్వారా రాష్ట్రపతి నియమించిన 3 వ ఆర్థిక కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు రేపిక్కడ (డిసెంబరు 15 వ తేదీన) పదవీ స్వీకారం చేసి తొలి సమావేశం జరుపుతారు.

కమిషన్‌లో ఈక్రిందివారు సభ్యులుగా ఉన్నారు:

1. శ్రీ పి.కె.చాందా (అధ్యక్షులు), 2. శ్రీ పి. గోవిందమీనన్, 3. శ్రీ ద్విజేంద్రనాథ్ రాయ్; 4. శ్రీ ఎం. మాథుర్, 5. శ్రీ జి.ఆర్. కామత్ (సభ్యుడు-కార్యదర్శి).

మంగళాపురంలో కొట్లాట: ఒకని మృతి

విశాఖపట్నం, డిసెం 14

పాలకొండవద్దగల మంగళాపురం గ్రామంలో డిసెంబర్ 12 న జరిగిన కొట్లాటలలో ఒకడు చనిపోయాడు. పార్వతీపురం పోలీసు సూపరింటెండెంట్ ప్రభృతులు అక్కడికి వెళ్లారు.

అఖిలభారత అంగ్రేజి హాటో విద్యార్థి సమ్మేళనం

హైద్రాబాద్, డిసెం 14

అఖిలభారత సమాజవాది యువక సంఘం అఖిల భారత అంగ్రేజిహాటో విద్యార్థి సమ్మేళనాన్ని జనవరి 7 నుండి 10 వరకూ ఉజ్జయినిలో ఏర్పాటుచేస్తున్నది. డా॥ రామ మనోహర లోహియా ప్రారంభోత్సవం చేస్తాడట.

తెలంగాణ ప్రాంతీయసంఘం

వచ్చే సమావేశం డిసెంబర్ 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు శాసనసభ హాలులో జరుగుతుంది. 24 వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగవచ్చును.

నదీజలాల వివాదం విషయమై మౌనం

కేంద్ర వైఖరిపై ఆచార్య రంగా తీవ్ర విమర్శ: ప్లానింగ్ కమిషన్‌ను రద్దుచేయాలని వితండవాదం

హైద్రాబాదు, డిసెం 14

కృష్ణా, గోదావరి నదీజలాల నీటి పంపిణీలో 1951 ఒప్పందం విషయమై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిన తనధర్మాన్ని నెరవేర్చలేక పోయినందుకు అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

నేటిమధ్యాహ్నం రంగాభవనంలో విలేఖరులగోష్ఠిలోముచ్చటిస్తున్న శ్రీ రంగా యీవిషయమై వివాదాల్ని పరిష్కరించేహక్కుపార్లమెంటుఆమోదించిన రెండుచట్టాలద్వారా కేంద్రానికి సంక్రమించినదని ఆయనన్నారు.

రాష్ట్రాలు ఒకదానితో ఒకటి సమరము జరుపుకోనేటట్లు చేయడం జాతీయ సమైక్యతకు భంగకరమన్నారు.

ప్లానింగ్ కమిషన్, జాతీయ అభివృద్ధి మండలి రద్దు!

రాజ్యాంగ పరిధిలో లేని ప్లానింగ్ కమిషన్, జాతీయ అభివృద్ధిమండలులను రద్దుచేయవలసిన సమయం వచ్చిందని శ్రీ రంగా అన్నారు. అవిరాష్ట్ర అధికారాన్ని కించపరుస్తున్నవన్నారు. ప్రధాని, ప్లానింగ్‌కమిషన్ ముఖ్యమంత్రులందరిపైయిష్టమొచ్చినట్లుపెత్తనం సాగిస్తున్నట్లాయన ఆరోపించారు.

కాంగ్రెసుపార్టీపై విమర్శ

కాంగ్రెసుపార్టీ, దాని ప్రభుత్వంలో అవినీతి, నిధుల దుర్వినియోగం, పార్టీ, స్వార్థప్రయోజనాలకు పలుకుబడిప ఉపయోగించడంజరుగుతున్నట్లు శ్రీ రంగా ఆరోపించారు.

కాంగ్రెసుపంచాయతీ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికపై పోటీచేయరాదని నిర్ణయించుకొన్నట్లే పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల విషయంలో శ్రద్ధతీసుకోకుండా ఉండాలన్నారు. ఆ సంస్థలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు.

తమ పార్టీకి సుశిక్షితులైన కార్యకర్తలులేరని అందువలన నిజామాబాదులో జనవరి 19 నుండి 150మంది కార్యకర్తలకు శిక్షణ యిస్తున్నామని ఆయనన్నారు.

స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయస్థానాలు

శ్రీ రంగా నేడిక్కడ లాకళాశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ న్యాయస్థానాలకు స్వతంత్రప్రతిపత్తి అవసరమనీ పరిపాలకుల ప్రతీకారం నుండి సామాన్యప్రజల్ని రక్షించ గలిగినది న్యాయస్థానం మాత్రమేననీఅన్నారు.

వరంగల్ సభలో ప్రసంగం

వరంగల్, డిసెం 14: శ్రీరంగా వరంగల్‌లో నిన్నొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ 13 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. అవినీతి పెరిగి, పరిపాలనాస్థాయి దిగజారిపోయిందన్నారు. అయన స్థానికకళాశాల విద్యార్థులసభలోకూడప్రసంగించారు

కరీంనగరంలో ఆయన బహిరంగ సభలోప్రసంగిస్తూ సహకారసేద్యాన్ని విమర్శించారు.

నిన్న శ్రీరంగా శ్రీ గౌతులచ్చన్న శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రభృతులతో మెదక్ జిల్లా గజ్వేలులో కూడ ఒక బహిరంగసభలో ప్రసంగించారు. సిద్ధిపేట కూడ వెళ్ళారు.

రష్యా యువజన ప్రతినిధివర్గం

ఆంధ్ర రాజధానిలో సన్మానం

హైద్రాబాద్, డిసెం 14

భారత యువజన ఫెడరేషన్‌ఆహ్వానంపై భారతదేశంలో పర్యటిస్తున్న రష్యా యువజన ప్రతినిధివర్గం నేటి ఉదయం యిక్కడికిరాగా పెద్దిరాజు స్టేషన్‌లో వారికి ఘనమయిన స్వాగతమివ్వబడింది.

వారు చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియంలను సందర్శించారు. వారు ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలను, భారతవైద్య ఫార్మసీని కూడా సందర్శించారు.

నేటి సాయంత్రం పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతలో సరోజినీదేవి హాలులో జరిగిన సభలో రష్యాయువజన ప్రతినిధివర్గానికి సన్మానం జరిగింది.

శ్రీ అల్లూరి 15 మంది సభ్యులుగల ప్రతినిధివర్గానికి స్వాగతమిస్తూ గత 40 సంవత్సరాలలో రష్యాసాధించినకృషిని ప్రశంసించారు.

భారత యువజన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. మిశ్రా, ఆహ్వాన సంఘ అధ్యక్షుడు కూడ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

ప్రతినిధివర్గం నాయకుడు ఆర్. వలిరావు తమకిచ్చిన స్వాగత సన్మానాలకు భారత ప్రజల్ని అభినందించారు.

ఆ తరువాత రష్యా యువజన ప్రతినిధివర్గంవారి విందు ప్రదర్శనం జరిగింది. నేటిరాత్రి ప్రతినిధివర్గము వారు మద్రాసు మీదుగా కేరళకు బయలుదేరారు.

తిమ్మయ్యకు నేపాల్ గౌరవజనరల్ హోదా

ఖాట్మాండు, డిసెం 14

భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్యను రాయల్ నేపాల్ సైనికదళానికి గౌరవజనరల్‌గా నియమించారు.

రాజమహేంద్ర గతరాత్రి స్టేట్ హాలులో జరిగిన కార్యక్రమంలో జనరల్ తిమ్మయ్యకు ఆ గౌరవ హోదాను ప్రదానంచేశారు.

జనరల్ తిమ్మయ్య యీ గౌరవం తన ఒక్కడికేచెందినదికాదనీ, మొత్తం భారతసైన్యానికి చెందినదనీ అంటూ దీనివలన ఉభయదేశాల సాయుధ దళాల మధ్య స్నేహంపెంపొందగలదన్నారు.

మాజీ గూర్ఖా సైనికులకు పెన్షన్ హెచ్చింపు

జనరల్ తిమ్మయ్య గత అధికారం పోగ్రాంలో మాజీ గూర్ఖా సైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ మాజీ గూర్ఖా సైనికుల పెన్షన్‌ను హెచ్చించాలని భారతప్రభుత్వం నిర్ణయించినదన్నారు. దీనివలన ఏటా రు. 40 లక్షలుభారతప్రభుత్వానికిఅదనముగా ఖర్చు కాగలవన్నారు.

న్యూఢిల్లీ, డిసెం 14

జాతీయ ఉత్పత్తి పెంపుదలమండలి అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సహకారముతో యేర్పాటుచేస్తున్న ప్రముఖ భారత పారిశ్రామిక నేతల సమావేశం యీ నెల 16 వ తేదీ శుక్రవారం నాడు యిక్కడ ప్రారంభమయింది. మూడురోజులపాటు జరిగే యీ సమావేశానికి ప్రధాన మంత్రి, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలూ, పబ్లిక్ రంగంలోని వివిధ సంస్థల అధిపతులూ, కార్మికుల ప్రతినిధులూ, కొంతమంది విదేశ నిపుణులూ ఈ సమావేశంలో పాల్గొంటారు.

భారతదేశంలో యిలాంటి సమావేశం జరగడం యిదేప్రథమం. పబ్లిక్ పరియివేటు రంగాలలోని పరిశ్రమల అధిపతులు భారత పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి పరిశీలన జరిపేందుకుగాను యీ సమావేశం ఏర్పాటు చేయబడింది.

పట్టణాల అభివృద్ధికి గీటురాయి

మురికి పేటల బాగుచేయడమేనని ప్రధానినెహ్రూ

కొత్తఢిల్లీ, డిసెం 14

పట్టణాలు నగరాలలో మురికి పేటల బాగుపరచే పనికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని పట్టణాల అభివృద్ధికి ముఖ్యమైన పరీక్ష మురికిపేటల బాగుచేయడమేనని ప్రధాని నెహ్రూ ఇక్కడ అభిప్రాయ పడినారు. "పనగరంలేక పట్టణాలకు వెళ్ళినా పేద ప్రజలు నివసించే ప్రదేశాలు ఎలా ఉన్నాయో విచారిస్తాను ఆతర్వాతనే పెద్ద బిల్డింగులు పార్కులు వగైరా" అని తెలిపారు ప్రధాని నెహ్రూ.

తీవ్రగతిని పెరుగుతున్న పట్టణాల పరిపాలనా సమస్యల చర్చించుటకు ఇక్కడ గోష్ఠివి ప్రధాని నెహ్రూ ప్రారంభించారు.

భారతదేశం ఆసియాలోని ఇతర దేశాలలో గ్రామాల పరిస్థితి చాలా శోచనీయంగా ఉన్నదని ఇవి ఎంతో వెనుకబడి ఉన్నాయని అన్నారు.

ఒరిస్సాలో పంచాయత్‌రాజ్

1961 జనవరి 26న ప్రారంభోత్సవం

భువనేశ్వర్, డిసెం 14

ఒరిస్సాలో గూడా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రవేశ పెట్టబడుతుంది. జిల్లాపరిషత్‌లు తాలూకా సాయిలో సమితులు ప్రాతిపదికగా గ్రామపంచాయతీలుంటవి. గ్రామ పంచాయతీల మంత్రిత్వశాఖ ప్రసాద్ మిశ్రా ఈ అంశాన్ని తెలిపారు. 1961 జనవరి26 ఈపంచాయత్ సమితుల విధానానికి ప్రారంభోత్సవంజరుగుతుంది. మిగతా రాష్ట్రాలలోవలె దశలవారీగా కాక ఈకార్యక్రమం ఒకే తడవ చేపట్టబడుతుంది.

పూర్తి ఒరిస్సా రాష్ట్రం సమితుల నిర్మాణానికి 307 బ్లాకులుగ చేయబడినది. ఒక్కొక్క బ్లాకులో 347 గ్రామ పంచాయతీ లుంటాయి.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, హైద్రాబాదు

ప

ఆంధ్రలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

అద్భుతంగా పని చేస్తున్నదని

శ్రీ సాహె

హైదరాబాద్, డిసెం. 14

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్‌లు పంచాయత్ సమితుల నిర్వహణను పరిశీలించడానికివచ్చిన పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు రఘువీర్ సాహె ఎం. పి. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా సంతృప్తికరముగా పనిచేస్తున్నదని పొగిడారు.

పెందుర్తిలో పంచాయత్ సమితి నాటకాలవేయించి రు 6 వేలవసూలు చేసినారిజనులకు 40ఇండ్లుకట్టించినదాన్ని వీరు పేర్కొన్నారు. ఈపంచాయత్ సమితిని ఆదర్శంగా తీసుకోవచ్చున్నారు.

ఢిల్లీ రాజ్యసభ సభ్యులు శ్రీ దేవులపల్లి రామానుజరావు బి. ఏ., యల్. యల్. బి. మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీప్రధానకార్యదర్శి, తిలక్ రోడ్ (బొగ్గులకుంట), హైదరాబాద్‌నుండి ఇట్లు తెల్పుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ నాకు ప్రత్యేక కంటి డాక్టరు. నా వయస్సు 20 సం॥ ఉండెను. అనగా 24 సంవత్సరములనుండి నా నేత్రములు డాక్టర్ లుఖ్మాన్‌గారి వల్ల భద్రముగా ఉన్నవి. వారికి నా కృతజ్ఞతలు. నేను నిజాంకాలేజీ విద్యార్థి దశనుండి గత 20 సంవత్సరములలో 4, 5 మారులు నేత్రపరీక్ష చేయించి కంటి అద్దములు మార్చితిని. వీటిని తన స్వంత ఖర్చుతో తన పర్యవేక్షణక్రింద చేయించి ఇచ్చిరి. నా నేత్రములకు చాలా మేలు మరియు హాయి గూర్చినవి. వీరు 8 తరములనుండి ఈ నేత్రపరీక్షలో అమోఘ అనుభవంగల కుటుంబములోని వారు. వారి వంశానుగత అనుభవమే మరింత అనుభవము గలుగుటకు కారణము. ఈ కారణాన దినదినము ప్రఖ్యాతి వహించుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ గారి నుండి నేత్రవ్యాధి బాధితులు తగు సేవ లభింపజేసికొనగలరని తోటి ప్రజానీకానికి నమ్మకమైన సలహా ఇస్తున్నాను.

6-3-59 (సం॥)

మీరును మీ నేత్రపరీక్ష చేయించుకొని, కంటి అద్దములు ఎన్నుకొనుటకు దేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణుని సేవలను పొందండి. స్త్రీలకు ప్రత్యేక పద్ధతి ఏర్పాటు గలదు.

ప్రకటన

వాక్లయింటు, ఎల్. వెంకటరామరెడ్డి, శ్రీమతి శకుంతలా రెడ్డి నివాసము ఇంటి నెంబరు 491 స్పెషల్ బ్లాక్ న్యూఆగాపుర హైదరాబాద్ వారు, హైదరాబాద్ కావురస్తులు, నవాబ్ సమద్ యార్ జంగ్ బహద్దుర్ గారి భార్య శ్రీమతి అమ్జదీబేగం గారికి హైదరాబాద్ నారాయణగూడ, హిమాయత్‌నగర్‌లో సుమారు 1400 చ. గజముల వైశాల్యపు స్థలములో నిర్మించబడిన ఇల్లు మున్సిపల్ నెంబర్ 3-5-583 (పాతనెం 6818) మరియు రెండు మల్లీలు మున్సిపల్ నెంబర్లు 3-5-579, 3-5-581 (పాత నెంబర్లు 696నుండి 698 వరకు) గలవాటిని కొనుటకు నిశ్చయించుకొనియాన్నాపైకము కూడా చెల్లించనైనదని ఇందు మూలమున సమస్తజనులకు తెలియజేయనైనది. పైన పేర్కొనబడిన ఇల్లు మరియు మల్లీలకు హద్దులు:-

ఉత్తరం: సుల్తాన్ సాహెబ్ ఇల్లు (వకీల్ సుల్తాన్)

దక్షిణం: మజ్‌హర్ హుసేన్ సాహెబ్ ఇల్లు, నాయబ్ నాజమ్ సెటిల్ మెంటు.

తూర్పు: నిక్ హాస్టల్.

ఈశాన్యము: రోడ్డు.

పై హద్దులలోగలఇల్లుమరియు మల్లీలకు ఎవరికయిన ఏ విధమైన హక్కు, అధికారము, తాకట్టు, సంబంధము, స్వామ్యము, దావా మరియు ఇతర అభ్యంతరములు మున్నగునవి కలిగియున్న యెడల అట్టివారు తమ హక్కులను రుజువు పరచు డాక్యుమెంట్లతో సహితముగా దిగువ సంతకముచేసిన వారికిగాని లేక పైన పేర్కొనబడిన నాక్లయింట్లకుగాని, నేటినుండి 15 రోజులలోపున తెలియ జేయవలెను లేనియెడల అమ్మకపు రిజిష్టరీ పూర్తి చేసుకోబడును. తరువాత ఏ విధమైన ఆక్షేపణలు చెల్లనేరవు.

వి. రంగారెడ్డి

బి. ఎస్ సి. ఎల్ ఎల్. బి.

అడ్వొకేట్ "శ్రీసదన్"

ఫీల్ ఖానా హైద్రాబాద్-దక్కన్.

శార్వరి సం॥ మార్గశిర బ॥ ద్వాదశి రా 1-23 స్వాతి నా 5-45 రా ప 10-58 మొ: 12-21 వరకు (శాలివాహన శకము: 24-9-1882) 1960 డిసెంబరు 15 గురువారము

"నమ్మఁ దగనివారి నమ్మకయున్నది తగినవారి నైనఁ దద్ద నమ్మియుండఁ దగదు తన్ను నొరులు నమ్మెడు నట్లు యుండి యొరుల నమ్మకునికి నీతి."

—భారతము. (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

1960 డిసెంబర్ 15

గురువారము.

ఆంధ్ర నాటకరంగము

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమి పక్షాన వార్షిక సభల సందర్భాన నాటక కళనుగూర్చి ఒకగోష్ఠియేర్పాటు చేయబడినది. ఈ గోష్ఠితోపాటు నాటక ప్రదర్శనములు కూడ యేర్పాటు చేయబడినవి. నాటక కళమీద జరిగిన గోష్ఠి వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. ప్రత్యేకముగా యీ గోష్ఠి ప్రారంభోత్సవానికి ఆహ్వానించబడిన వంగ నృత్య నాటక అకాడమి సభ్యులైన శ్రీ అహీంద్ర చౌదరి తమ ప్రసంగములో కొన్ని ముఖ్యమైన సూచనలు గావించియున్నారు. జాతీయ నాటకశాలలు ప్రభుత్వశాఖగా పనిచేయుటగాని, ఒక కార్పొరేషన్ కంట్రోలులో నిర్వహించబడుటగాని వాంఛనీయము కాదని శ్రీ చౌదరిగారు ఉద్ఘాటించినారు. మన దేశములో జాతీయ నాటక మందిరాలు తక్కువగానున్నవి. ఈ సంవత్సరము మన దేశమునందలి వివిధ రాష్ట్రాల రాజధానులలో రవీంద్రుని స్మారక చిహ్నములుగా జాతీయ నాటక మందిరాలు నిర్మించబడుచున్నవి. ఈ నాటక మందిరాల నిర్వహణను దృష్టిలో నుంచుకొనియే చౌదరిగారు యీ మాటలు చెప్పినారేమో యని తోచుచున్నది. శ్రీచౌదరి గారు చేసిన సూచనను, యీ నాటక మందిరాల నిర్వాహకులు గమనించగలరని ఆశించుచున్నాము; నాటకశాలలు కొన్ని సంస్థల ప్రచారసాధనాలు గూడ కారాదని యీ సందర్భమున శ్రీ చౌదరిగారు నొక్కి చెప్పినారు. ఒక్క నాటక మందిరాలనుగూర్చి మాత్రమే యీ అభిప్రాయము ప్రకటించవలసిన అవశ్యకత లేదు. విద్యారంగములోను, కళారంగములోను, సారస్వత రంగములోను ప్రభుత్వ ప్రమేయము యెంత తక్కువగా నుండిన అంత మంచిదని చెప్పవచ్చును. కావుననే మన రాష్ట్రములోని సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ వంటి సంస్థలను స్వయం పరిపాలనా సంస్థలుగా రూపొందించుట జరిగినది.

మన దేశములో నాటకకళ చాల ప్రాచీనమైనది. భరతమహాముని రచించిన నాట్యవేదము అతి ప్రాచీనమైన గ్రంథమైనప్పటికిని, దీనిని నాట్యవిజ్ఞాన సర్వస్వమని చెప్పవచ్చును. పూర్వకాలములో నాటక శాలల నిర్మాణమునుగూర్చి తీసికొనిన శ్రద్ధకు మన వాఙ్మయములో అనేక ఉదాహరణలుకనుపించుచున్నవి. కాళిదాసు రచియించిన మాళవికాగ్ని మిత్రములో నాటకశాల నిర్మాణ ప్రస్తావన గమనించ దగియున్నది. కావునసే మన దేశానికి నాటకాలు గాని, నాట్యశాలలు గాని క్రొత్తవి కావని శ్రీ చౌదరిగారు ఉద్ఘాటించినారు. అయినప్పటికిని యీ నాడు మన దేశములో, విశేషించి మన రాష్ట్రములో ప్రశస్తమైన నాటకశాలలేదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. నాటకశాల నిర్మాణానికి కొన్ని ప్రయత్నాలు జరిగినవి. కాని ఆప్రయత్నాలు యేకారణము వలననో ఫలించినట్లు కానరాదు. ఈ శతాబ్దములో మన రాష్ట్రమున నాటక ప్రదర్శనాలు అత్యంత ప్రాధాన్యము పొంది ప్రజాదరణను చూరగొనినవి. అనేక నాటకాలు రచింపబడి, ప్రదర్శింపబడినవి. విద్యావంతులు అనేకులు నాటకాలను గూర్చి శ్రద్ధవహించిరి. ప్రత్యేకముగా కొన్ని నాటక సంఘాలు యేర్పడి యీ కళను అత్యంత శ్రద్ధతో ఆరాధించి ప్రచారము గావించినవి. కాని గడచినకొన్ని సంవత్సరాలు యీ నాటక సంఘాల పేరు వినబడుటలేదు. నాటక ప్రదర్శనాల వ్యాప్తి గూడ చాల తగ్గినది; ఉత్తమ నాటక రచనగూడ యిటీవల సన్నగిల్లినదనియే చెప్పకతప్పదు. అందుచేత తిరిగినాట్యకళకు సముచిత స్థానము లభించుటకై తగు కృషి జరుగవలసి యుండును. ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ యీ విషయమై ప్రదర్శించుచున్న శ్రద్ధాసక్తులుప్రశంసనీయములై యున్నవి.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నాట్యకళాప్రపూర్ణులు శ్రీ స్థానము నరసింహారావు గారు గావించిన ప్రసంగములో మన మ్యునిసిపాలిటీలు మొదలైన స్థానిక పరిపాలనా సంస్థలు నాటక మందిర నిర్మాణమును గూర్చి (కనీసము బహిరంగనాట్యశాలలను నెలకొల్పుటను గూర్చియైనను) శ్రద్ధ వహించవలెనని సూచించినారు. ఈ సూచన గమనించదగియున్నది. కనీసము జిల్లా కేంద్రాలలోనైనను మన జిల్లా పరిషత్తులవంటి సంస్థలు కళామందిర నిర్మాణములను గూర్చి కృషిచేయుట బాగుండగలదు. శ్రీ స్థానం నరసింహారావుగారు తమ ప్రసంగములో భరత నాట్యానికి, నాటక కళకు కూడ కేంద్ర కళాశాలయేర్పాటు చేయవలెనని సూచించినారు. మన విశ్వవిద్యాలయాలు యీ సూచనను గమనించగలవని ఆశించుచున్నాము. ఇటీవల ప్రాముఖ్యతను గోలుపోవుచున్న కూచిపూడి నృత్యపునరుద్ధరణనుగూర్చి, వికాసమునుగూర్చి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి తీసికొనుచున్న శ్రద్ధ ప్రశంసనీయము. ఆంధ్ర ప్రదేశ్‌లో థియేటర్ కార్యక్రమాల అభివృద్ధికి తెలుగు నాటకరంగంలో సుస్థిరమైన సంస్కృతి సాంప్రదాయాల పరిపోషణకు తగు కృషి జరుగగలదని ఆశించుచున్నాము.

—

అగ్ని ప్రమాదంలో 12మంది సజీవదహనం

లాహోర్, డిసెం 14

ఆబ్కారీ మండి ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించి మూడు ఇండ్లు కాలిపోయినవి ఇందులోగల 12మంది నిలువునా కాలిచనిపోయారు.

ఈ చనిపోయిన వారిలో ఆర్గురు స్త్రీలు ఇద్దరు పిల్లలు కలరు.

కవికులగురువు కాళిదాసు

విజ్ఞానసమితి సభలోజోహార్లు

విజయవాడ, డిసెం 14

"ఋతువులు, ఋషికల్పులూ గీర్వాణ భాషకు ఉన్నత స్థితిని కల్పించారు. నేడు పాశ్చాత్య విశ్వవిద్యాలయాలలో సైతం పీఠాన్ని గడించుకొన్న సంస్కృతం కాళిదాసాదులకెంతో ఋణపడి ఉంది అట్టి మహనీయుల ఆలంబనం ఆ భాషకు స్వభావముగా ఉన్న గొప్పతనాన్ని ఇనుమడింప చేసింది" అని శ్రీ కేశవపంతుల నరసింహ శాస్త్రిగారు విజ్ఞాన సమితి ఆధ్వర్యమునజరిగిన కాళిదాస జయంతి సభకధ్యక్షత వహిస్తూ అన్నారు. వారింకా ఇలా అన్నారు: "మీమాంసాశాస్త్ర ప్రవర్తకులైన భట్టపాదులవారు" కాళిదాసూ కవే, మేమూ కవులమే, పర్వతమునందుపరమాణువునందు పదార్థత్వమున్నది!" అనికాళిదాసును ప్రశంసించారు. "పరిక్రొత్త పడుచుదనము, లేజవరాలు, లేడిమాంసము, గేదెపెరుగు, శర్కరతోకలిసిన క్షీరము, కాళిదాసుకవిత" జన్మజన్మకు సంభవించును గాక - అన్నాడు ఒక రసజ్ఞుడు. అలంకారికుల పరీక్షలకాగి, అలంకారికులకే లక్ష్యాలకు కవితాఖండాల నందిచ్చిన మహాకవి కాళిదాసు జయంతి చేయడం ఒక భారతీయధర్మముగా, ఒక పవిత్ర కార్యముగా భావించవచ్చు. శాస్త్రజ్ఞుడు ప్రకృతి పరిశీలనాదక్షుడు, లోకజ్ఞుడు అయిన కాళిదాసు, భారత దేశములో ఒక మహనీయుడు. ఆయన ఉపదేశయుక్త్వం, ఉపమాన కల్పనావైఖరి, స్వభావోక్తి చాతుర్యము అప్రతిమానములు దీర్ఘసమాస ఘటనములితని కావ్యములోకనపడవు భట్టికావ్యములోవలె. అపృథగ్యత్న నిర్వర్తిత సౌందర్యము లాతని పలుకులు. ఆనంద వర్ధనుడు సంస్కృతమున వేల్లమీద లెక్కింపదగిన కవులే లెక్కకు నిలుస్తారన్నాడు. అట్టి వారిలో కాళిదాసొకడు. కాళిదాసు కవిత్వం లోకంలోసంవ్రాసిన కవిత్వం విద్యార్థిదశలో కాళిదాసుకవిత్వాన్ని అభినందించినవాడు అధ్యాపకదశలో కూడా అభినందిస్తున్నాడంటే కాళిదాసు కవిత్వం అన్ని అంతస్థులవారికీ అతీతంగా ఉన్నదని ఊహించవచ్చు.

కాళిదాసు కవిత కువ్యాఖ్యానాల వల్ల మూర్ఛితముకాగా మల్లినాథుడు సంజీవనీవ్యాఖ్యనిచ్చి బ్రతికించినాడు. కాశీపండితుల కాంధ్రులయందు గౌరవము వారు మల్లినాథుని దేశంనుండి వచ్చినవారని. మల్లినాథుని ఇంటిపేరు కోలాచలంవారు. వరంగల్లు దగ్గర కొలిచరం గ్రామం మల్లినాథునిదని వారి సంతతి వారు నాకు చెప్పారు."

శ్రీ కాట్రగడ్డ రాజగోపాల రావు గారు సభను ప్రారంభిస్తూ ఏ పరిపాలనా వ్యవస్థలోనైనా, ఏ తరములోనైనా మానవుని ఉన్నత పథానికి తీసికొనిపోగలిగినది కాళిదాసుకవిత్వమనీ ఆయన భారతీయులకే కాక ప్రపంచమునకే గొప్ప కవి అని చెప్పారు.

శ్రీ పైడిపాటి సుబ్బరామ శాస్త్రిగారు ప్రసంగిస్తూ వాల్మీకి వరవడిలో ఋషుల తేజస్సునాచుకొన్న కవిత్వం కాళిదాసుదనీ, ఆతని కథాకథనపద్ధతి ప్రశంసింపదగినదని చెప్పారు

సమితిఅధ్యక్షులు డాక్టరుజ ధ్యాల దక్షిణామూర్తిగారిఅభినందనములతో సభ ముగిసింది.

—

భాగవతారిణికి సన్మానం

నల్గొండ, డిసెం 14

ది. 8-12-60 తారీకు సాయంకాలం గం॥ 7-30 నిమిషములకు నల్లగొండపట్టణ ఆంజనేయస్వామిదేవాలయములో హరికథా కాలక్షేప సందర్భములో కథకురాలికి శ్రీయతజిల్లా సెషన్ జడ్జి జి. రామయ్య చౌదరిగారి ధర్మపత్ని శ్రీమతి శారదాదేవిగారి అధ్యక్షతన శ్రీమతి భువనేశ్వరీ దేవిగారికి పండిత సత్కారము నిలువుపుఘంటాకంకణం బహూకరిస్తూ ఉభయ భాషా ప్రవీణయని బిరుదము కూడ అంకితమైనది.

తత్సందర్భములో శ్రీయుతసెషన్ జడ్జిగారు తమ ప్రారంభోపన్యాసంలో మహాభారతం, ఎందుకని వేదవ్యాస మహర్షి రచించవలసి వచ్చినదనే విషయము మీద తమ బ్రహ్మాండమయిన ఉపన్యాసముద్వారా వేలమంది ప్రజల హృదయాలు చూరగొనిరి. మరియు శ్రీ డబ్ల్యు. సుబ్బారావు జిల్లాపోలీస్ అధికారి తమ గంభీరోపన్యాసముతో ప్రజలను ఉర్రూతలూగించిరి. అనంతరము సిటీ మున్సిపాలిటీ ఛయిర్మన్ గారు బన నర్సింహారావుగారు టి. వెంకట నారాయణ ప్లీడరుగారు, తమ తమ ఉపన్యాసముల ద్వారా మహాభారత సంస్కరణలను వేనోళ్ళ గొనియాడిరి.

శ్రీమతి భువనేశ్వరీ దేవిగారు, సభాధ్యక్షురాలు శారదాదేవిగార్లుఉపన్యాసములతో ప్రజలను ముగ్ధులగావించిరి.

శ్రీ సి. హెచ్. శంకర్ రావుతమ కృతజ్ఞతా సమర్పణ సందర్భములో ఆంధ్ర కవులలో నన్నయభట్టు జగజట్టి యనిప్రస్తావిస్తూ, భారతములోనేగాక ఆనేటి భారత స్త్రీల పాత్రి ఎలాగుండాలనేవిషయం వీనులవిందుగా వినుపిస్తూ కార్యక్రమము ముగించెను.

20వ శ్రీశైల వీరశైవ మహాసభ

శ్రీశైలం, డిసెం 14

శ్రీజగద్గురువాగీశ పండితారాధ్య మహాస్వాములవారి ఆధ్వర్యమున ఈ నెల 1నుండి4 వరకు పైసభలు శ్రీశైలంలో జరిగినవి, వీనికి అనేక యాత్రికులు విచ్చేసిరి సభికులతో వీరశైవ మందిరమంతయు క్రిక్కిరిసి పోయెను. శ్రీజాగప్పగారు తమప్రారంభ భాషణలో మైసూరు మహారాజుగారు ఈ సభలకు రానందుకు కారణము తెలుపుతూ వారి ఆత్మబంధువులలో నొకరు మృతినొందినందులకు, వారికి సభవారి సంతాపమును సూచించుటకు ఒక్కసారి సభవారుఅందరు లేచి నిలిచిరి. మైసూరు మహారాజుగారు రాలేవు మాఘమాసమందువచ్చెదమని వ్రాసిన విషయాన్ని సభవారికి తెలిపిరి. తరువాత దేవాదాయ కమీషనరుగారు శ్రీ పైడి లక్ష్మయ్యగారు దీర్ఘోపన్యాసముచేయుచు, యీ రెండు సంవత్సరములలో దేవాలయము ఆదాయము 8లక్షలకుపైగా పెరిగినదనియాత్రీకుల నుండి వసూలైన డబ్బుతో నత్రములు పాతాళగంగనుండి మంచినీటిపర్పాటు చేయబడినవనియు శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వాముల దయవల్ల మరియు శ్రీ జగద్గురువులవారి ఆశీర్వాదమువల్ల శ్రీశైలము చాల అభివృద్ధిపడుచున్నదని తెలుపుచు యాత్రికులందరు తమశక్తికిమించి దేవాలయమునకు సహాయము చేయవలయుననియు కోరిరి. శ్రీజగద్గురువులవారు తమ ఆశీర్వచన భాషణలో తాము యిరువది యేండ్లుగా శ్రీశైలమునకు వేంచేస్తూయుంటిమనియు, వారు చేస్తూయున్నకృషి శ్రీభ్రమరాంబాదేవిమాహాత్మ్యము, భారతదేశములో చాలా ప్రఖ్యాతి గాంచిన శ్రీశైలము పురాతన వైభవమును, మహత్వము శీఘ్రకాలములోనే సాధించగలదని సెలవిచ్చిరి. శ్రీకన్నప్ప భాగవత సంగీతముతో సభ ముగిసినది. స్వాగతాధ్యక్షులు అల్లంకరి బసప్పగారు బిళారి జాతీయ ధ్వజారోహణముగావించిరి. శ్రీమాన్ యలేమల్లే కప్పగారు (ఆదవాని) వీరు నందిధ్వజారోహణను గావించిరి. శ్రీ అల్లంకరి బసప్పగారు స్వాగతాధ్యక్ష ఉపన్యాసమును ఇంగ్లీషులో చేసిరి.

శ్రీ జోగప్పగారు సభ ప్రారంభించుచూ సభయొక్క ముఖ్యోద్దేశము శ్రీశైల క్షేత్రాభివృద్ధి యనియు శ్రీశైల క్షేత్రము భారతీయులకు చాలా పవిత్రమైనదనియు, యిచ్చట యీ క్షేత్రమందు కులమత స్త్రీపురుష భేదములేక యెల్లరు శ్రీ మల్లికార్జున స్వామిని స్వహస్తముతో పూజించు పవిత్రమైన భాగ్యమును వీరశైవ సిద్ధాంతానుసారముగా బడిసియున్నదని తెలియజేయుచు యీ క్షేత్రాభివృద్ధికే శక్తికి మించిన సహాయము చేయవలయు ననియు మనవి చేసిరి. డాక్టరు నందిమఠగారు మైసూరుఅసెంబ్లీలో అత్యవసరమైన కార్యమున్నందానందున వారి అధ్యక్షోపన్యాసాన్ని వీరశైవ కాలేజి ప్రిన్సిపాలు ఉ. మరియప్పగారు చదివివినిపించిరి. హైదరాబాదు, పోలూరు, బళ్ళారి, బెంగుళూరు మైసూరు మున్నగుపట్టణములనుండి చాలామంది ప్రముఖులు సభకు వచ్చియుండిరి. పండితులు సిద్ధాంతులు భాషణములు గావించిరి.

—

ప్రజలు లక్ష్మీదాసులు కారాదు

జోగిపేటలో శ్రీ విశ్వబంధు శాస్త్రిగారి సందేశం

జోగిపేట, డిసెం 14

మధ్య దక్షిణ ఆర్యప్రతినిధిసభ ఉపదేశకులగు శ్రీ పం॥ నరదేవ్ స్నేహి భజనిక్ గారు, మరియు ఉత్తర ప్రదేశ్ గొప్ప పండితులగు శ్రీ విశ్వబంధు శాస్త్రిగారు ఆర్య సమాజ (వైదిక ధర్మ) ప్రచార నిమిత్తం జోగిపేటకు విచ్చేసిరి. ది. 6, 7 తేదులలో శ్రీ మనుసాని పల్లి వీరేశలింగం, శ్రీ చింతల శంకరయ్యగారల స్థలములలో సమావేశములు జరిగినవి. దేశంలోని ప్రజలు దినదినం కుల మత సంకుచిత భావాలకు లోనవుచు నాశనమవుచు నీతి, ధర్మం నామావశేషంగా మారుచున్నదని ఒకరినొకరు మోసపుచ్చుచు ప్రతి వస్తువులో కల్తీచేస్తూ దబ్బు అక్రమంగా సంపాదించుచు పాప పంకములో పడుచున్నారు. కనుక ప్రజలు నీతిధర్మంపై ఆచరించవలెనని శ్రీ పండిత నందేవ్ స్నేహి గారన్నారు. శ్రీ పం॥ విశ్వబంధు శాస్త్రిగారు వేదోక్త శబ్దములకు వాడుక శబ్దములకు సంబంధం చూపించుచు దేశంలోని ప్రజలు దేశలాభం కొరకు సోమరితనం వదలి శ్రమించాలి అన్నారు. ఆర్య సమాజము హిందూ ధర్మముకుపెట్టనికోటయంటారు. ఆర్యులు ప్రతి ధర్మమును పరిశీలించి తప్పులను ఖండించెదరు. శ్రీ మహర్షి దయానందులు ఆధర్మాన్ని అంత మొందించుటకు రోగి మంచిగవుటకు శస్త్రచికిత్సచేయునట్లు ప్రజలలో విప్లవాత్మకసంస్కరణ తెచ్చారు. విషయ మెరుగని రోగి డాక్టరుపై కోపగించుకొన్నట్లు హిందువులప్రే చేశారన్నారు. ప్రజలు అన్యాయములు చేయుచు బాగా వినియోగించుచున్నారు. నానా పాపములుచేయరానిపనులలో అట్టిడబ్బును వినియోగించుచున్నారు. చరిత్రలోని ఏధనవంతుడయినను వట్టి చేతులతోనే వెళ్లుతాడు. కాన మనముచేసే పనులు నీతికి ధర్మముకు అనుకూలముగావుండి దేశనష్టము కానివిధంగా సంపాదించవలెను, అట్టి డబ్బును దాచిదాచి దుర్వినియోగం చేయక సద్వినియోగం చేయవలెను. లక్ష్మి ఉలూకంపైనవుండును, సరస్వతి హంసపైనవుండును. పెద్దపిట్టకు, హంసకు ఏమి భేదమో వివరించుచు, లక్ష్మీదాసులు కాకుండా హంస నీరుపాలు వేరుపరచినట్లు విద్వత్పరులై ధర్మాధర్మములను తెలసికొని త్యాగ భావముతో నడువవలెనని సందేశ మిచ్చారు. శ్రీ జి. సంగమేశ్వరగారి ధన్యవాదములు శాంతిపాఠంతో సమావేశములు ముగిసినవి. (స్వ. వి.)

జనగామ తాలూకా కాంగ్రెస్

జనగామ, డిసెం 14

జనగామ తాలూకా కాంగ్రెసు కార్యవర్గసమావేశము ది. 10-12-60 తేదీనాడు తాలూకా కాంగ్రెసు కార్యాలయములో శ్రీ కె. జగన్నాథరెడ్డి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులవారి అధ్యక్షతలో సమావేశమై ఈ నెల మూడవ వారంనుండి పంచాయతీ గ్రామ ఎన్నికలకు కాంగ్రెసు పక్షమున పతినిధులను నిర్ణయించుటకు జిల్లాకులవారీగా ఎలక్షన్ సబ్‌కమిటీలను ఈదిగువ నుదాహరించిన ప్రకారము ఎన్నుకోవటము జరిగినది.

కొండకండ్ల జిల్లాకు గ్రామపంచాయతీల ప్రతినిధుల నిర్ణయించు ఎలక్షన్ కమిటీ పి. సోమనార్సింహారెడ్డి గారు (కొండకండ్లజిల్లాకు అధ్యక్షులు) కె. మధుసూదన్ రెడ్డిగారు, పి. సి. సి. డెలిగేటు కన్వీనర్ గారు కె. ఆగారెడ్డి గారు, కె. నారాయణగారు, వి. లక్ష్మారెడ్డిగారు.

జనగామజిల్లాకు పాతగ్రామ పంచాయతీ ప్రతినిధుల నిర్ణయించు కమిటీ దారం వెంకటరాజయ్యగారు, పి. సి. సి. డెలిగేటు కన్వీనర్ కె. మల్లారెడ్డిగారు, అల్లం దాసిరెడ్డిగారు, ఎస్. యాదగిరిగారు, యం. సిద్ధయ్యగారు.

చేర్యాలనాన్ జిల్లాకు పాతగ్రామ పంచాయతీ ఎలక్షన్ కమిటీ ప్రతినిధుల నిర్ణయించారు. యన్. వెంకటరామారెడ్డిగారు, నాన్‌జిల్లాకురిపాలెంటుగారు కన్వీనర్ సి. హెచ్. నారాయణరాజుగారు, పి. సి. సి. డెలిగేటుగారు కె. నర్సయ్యగారు, చేర్యాల మున్సిపల్ అధ్యక్షులుగారు యన్. గోపాల్ రెడ్డిగారు, బి గోపాల్ రెడ్డిగారు.

నర్మెట పాతగ్రామ పంచాయతీ ప్రతినిధుల ఎన్నికల ఎలక్షన్ కమిటీ రామ నార్సింహారెడ్డిగారు, నర్మెట నాన్ జిల్లాకు ప్రతినిధి కన్వీనర్‌గారు యర్రం చంద్రమౌళిగారు డి. సి. సి. వి. నార్సింహారెడ్డిగారు, జి. రాజిరెడ్డిగారు, యన్. రాజిరెడ్డిగారు

పైనాలుగు జిల్లాకులకు నాలుగు ఎలక్షన్ సబ్‌కమేటీలను నిర్ణయించుతూ తాలూకా కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఈదిగువ పేర్కుగలవారలను నిర్ణయించటముజరిగినది. కె. జగన్నాథరెడ్డిగారు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు కమిటీ కన్వీనర్ గారు జి. రామస్వామిగారు, రాగి నర్సింలుగారు. యం. వెంకటరాములుగారు, వి. జగన్ మోహన్ రావుగారు,

పైనచూపిన వారలు ఏకగ్రీవముగా ఎన్నుకొని ప్రతి సబ్‌కమేటీకి తాలూకా కాంగ్రెసువైపునుండి ఒక ప్రతినిధిని పంపుటకుగాను తీర్మానించనైనది.

తాలూకాలో కాంగ్రెసు సభ్యత్వము విరివిగా చేర్పించుటకు తీర్మానించనైనది. కాంగ్రెసువైపునుండి పాతగ్రామ పంచాయతీకి నిలబెట్టు ప్రతినిధులను గెలిపించుటకు అన్ని విధాలకష్టపడలయునని తీర్మానించిరి.

—

కార్మిక వివాదాలు

హైద్రాబాద్, డిసెం 14

అనకాపల్లి సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంఘము లిమిటెడ్ యజమానులకూ పనివారలకు మధ్య, పనివారలనుతిరిగిఉద్యోగములోచేర్చుకునే విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదము పరిష్కారార్థము హైద్రాబాదులోని పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించబడింది.

బంగోలు, కర్మాట, మోటారు సర్వీసు యజమానులకూ, యస్. కె. ఇమాముద్దీన్ అనే పనివానికి మధ్య అతడు పనిలోనుండి తొలగింపబడిన విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదము పరిష్కారము నిత్తము గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈ వ్యవహారములో గుంటూరు జిల్లామోటారు పనివారల సంఘము శ్రీ ఇమాముద్దీన్‌కి ప్రాతినిధ్యము వహిస్తున్నది.

...—

శ్రీషహర్యార్ కవాస్‌జి

హైద్రాబాద్, డిసెంబర్ 14

మలక్‌పేటలోని గ్రుడ్డి, చెవిటి, మూగ పాఠశాల ఆంధ్రసెక్షన్ ప్రధానఅధికారి షహర్యార్ కవాస్‌జి కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖచే 1960 ఉపాధ్యాయ జాతీయ అవార్డు ఇవ్వడానికి సెలక్టుచేయబడినాడు.

రాష్ట్రంలో గ్రంథాలయాలఅభివృద్ధి

హైదరాబాద్, డిసెంబర్ 14

ఏదేశంలోనైనా ప్రజల సాంఘిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధులకుతోడ్పడటమే గ్రంథాలయాల ప్రధాన కర్తవ్యం. ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయోద్యమం అతి శీఘ్రంగా విస్తరిస్తున్నది. ముఖ్యంగా గడచిన మూడు సంవత్సరాలలోను విశేషమైన అభివృద్ధిసాధించబడినది.

రాష్ట్రంలోని గ్రంథాలయాలలో ప్రవేశపెట్టిన ముఖ్యమైన పద్ధతులు కొన్ని సంగ్రహంగా దిగువ వివరింపబడినవి.

గ్రంథసూచిక: పిల్లల పుస్తకాలతో సహా పుస్తకాల వివరణపట్టీ తయారు చేసేపని గుంటూరులోని ప్రాంతీయ గ్రంథాలయానికి అప్పగించబడినది. తరగతివారీ విభజన:ఆక్షేపదతినిఅమలులోనుంచే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలన్నిటలోను, "డూయీ డెసిమల్ క్లాసిఫికేషన్" పద్ధతి ప్రవేశపెట్టబడినది. ఈనవీన పద్ధతి ఇంగ్లండు, అమెరికాలవంటి అభివృద్ధి చెందిన దేశాలలో అమలులోనున్నది. అన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయాలలోను ఇతర పెద్ద పౌర గ్రంథాలయాలలోను పాత "క్లోజ్డ్" పద్ధతికి బదులు "ఓపెన్ ఆక్సెస్" పద్ధతి ప్రవేశ పెట్టబడినది. ఇది పఠితలకెంతో సదుపాయంగా ఉన్నది. రాష్ట్రంలోని గ్రంథాలయాలు పెక్కింటిలో గ్రంథాలయ శాస్త్రీయాన్యాయం చేసినవారు పని చేస్తున్నారు. శిక్షణ పొందని ఉద్యోగులు అందునిమిత్తం పంపబడుతున్నారు. శిక్షణ కాలంలో వారికి స్టయిపెండులు ఇవ్వబడుతున్నవి కూడ. గ్రంథాలయాలు పరస్పరం పుస్తకాలను ఇచ్చి పుచ్చుకునేందుకు వసతి కల్పించ బడినది. తరగతివారీ విభజన, కేట్‌లాగ్‌ల తయారీలు జిల్లా కేంద్ర గ్రంథాలయాలలో జరిగే ఏర్పాట్లు చేయబడినవి. ఖర్చు కలిసి రాగలదని యీ పద్ధతి అవలంబించబడినది. రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాలలో యీ పద్ధతి ప్రవేశానికి చర్యలైకొనబడుతున్నది. స్థానిక లైబ్రరీ అథారిటీల ప్రాంతంలోగల జిల్లా కేంద్ర లైబ్రేరియన్లు ఆయా స్థానిక లైబ్రరీ అథారిటీల కార్యదర్శులుగా చేయబడ్డారు. పిల్లల విభాగం: అన్ని కేంద్ర గ్రంథాలయాలలోను, కొన్ని ఉపగ్రంథాలయాలలోను పిల్లల విభాగాలు తెరవబడినవి. సాంస్కృ

సహకార సేద్యంపై అఖిలభారత సదస్సు

ఈనెల 17 నుండి 31 వరకు రాజేంద్రనగర్‌లో

హైదరాబాద్, డిసెంబర్ 14

మూడవ ప్రణాళికా కాలములో సహకార సేద్య విస్తరణ, దీనికి సంబంధించిన వివిధసమస్యలు, వానిపరిష్కార మార్గాలు రాజేంద్రనగర్‌లో ఈనెల 17 నుండి 31 వరకు జరుగనున్న అఖిల భారత సదస్సులో వివరంగా చర్చింపబడుతవి.

ఈసదస్సుకు జయప్రకాశ్ నారాయణ, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్ నారాయణ మున్నగువారు హాజరవుతారు. సెమినార్‌కు కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి ఎస్. కె. డే అధ్యక్షతవహిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీడి.సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

విద్వత్‌గోష్ఠికి హాజరయ్యే డెలిగేట్లు కృష్ణా గోదావరి జిల్లాలను మైసూర్ మహారాష్ట్రాలలోని కొన్ని ప్రదేశాలను వర్యటిస్తారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించ దానికిఇచ్చను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

అమ్మకం ప్రకటన

రాజూరా సబ్‌డివిజన్ అదవులలోని దిగువ పేర్కొనబడిన కలప వస్తువుల అమ్మకం పబ్లిక్ వాంచాడివిజనల్ ఆఫీసులో 4-1-1961 న సౌత్ చాందా డివిజన్ అమ్మకము పూర్తయిన వెంటనే జరుపబడునని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయనైనది.

1. తెండు ఆకుకాలు.
2. చెట్లు వేయుటకు గల భూమి.
3. డిపోలాట్లు.

కొనదలచినవారు అమ్మకపు జిహర్ నామ మరియు ఇతర వివరములకు మహారాష్ట్ర స్టేటులోని సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, రాజూరా సబ్‌డివిజన్, రాజూరా (మాణిక్‌ఘర్)తో సంప్రదించండి.

సబ్‌డివిజనల్ ఫారెస్టుఆఫీసర్ రాజూరా సబ్ డివిజన్.

కొత్త ఆర్థిక, అభివృద్ధి సహకార సంస్థ

వర్తమాన దేశాలకు ఉపయోగమని డిలన్ భావం

పారిస్, డిసెంబర్ 14

నూతన ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (డి.ఇ.సి.డి.) స్వేచ్ఛా ప్రపంచ ఆర్థిక సహకారం. అభివృద్ధి రంగంలో నూతన యుగాన్ని ప్రారంభించగలదని అమెరికా విదేశాంగశాఖ అండర్ సెక్రెటరీ డన్లప్ ఆశాభావం వెల్లడించారు.

ఇరవై రాజ్యాలతో కూడిన నూతన ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ నిర్మాణం విషయంలో సమాలోచనల నిమిత్తం డిసెంబరు 13,14 తేదీలలో జరిగే మంత్రుల సమావేశానికి అమెరికా ప్రతినిధివర్గ నాయకులుగా శ్రీడిలన్ ఆదివారంనాడు పారిస్ వచ్చారు. ఈసంస్థ (డి.ఇ.సి.డి.) ఇదివరకటి 18 రాజ్యాల ఐరోపా ఆర్థిక సహకార సంస్థ (ఆర్గానైజేషన్ ఫర్ ఇకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) స్థానే నిర్మాణం కాబోతున్నది. ప్రపంచ ఆర్థిక అభివృద్ధివిస్తరణకు ఈకొత్త సంస్థ నిర్మాణమవుతున్నది. ఇందులో అమెరికా, కెనడాలకు కూడాపూర్తి సభ్యత్వం ఉంటుంది. శ్రీడిలన్ పారిస్ చేరుకోగానే చేసిన ఒక ప్రకటనలో వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు శక్తి వంచన లేకుండా సహాయం చేయవలసిందిగా స్వేచ్ఛా ప్రపంచంలో పారిశ్రామిక ప్రగతి సాధించిన దేశాలను కోరారు.

కోయనాలో రాష్ట్రపతి

హైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజక్టు సందర్శన

కోయనా, డిసెం 14

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, మహారాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రితో కలసి కోయనాకు కారులో నిన్న సాయంత్రం చేరుకొన్నారు.

రాష్ట్రపతి కోయనా డామ్‌ను, హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజక్టునుచూసి రాత్రి అక్కడే గడిపారు.

రాష్ట్రపతి తన 7 రోజుల మహారాష్ట్ర పర్యటనలో నిన్న ఉదయం పూనాకు 50 మైళ్ళదూరంలోగల వాయిలో ఒక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కోయనాకు వస్తూ ఆయన దారిలో కిఫ్ వద్ద ఆగినప్పుడు ఘనమైన స్వాగత మివ్వబడింది.

ముగ్గురు వ్యభిచారస్త్రీల పట్టుబడి

హైదరాబాద్, డిసెంబర్ 14

సైకిల్ రిక్షాలలో రాత్రిపూట రోడ్లపై తిరుగుతూ విటులకై అన్వేషించే ఒక 24 సంవత్సరాల యువతిని బేగంబజారు పోలీసులు గతరాత్రితమ కస్టడీలోనికి తీసుకున్నారు. ఇదేవిధముగా వ్యభిచారానికి దిగిన మరో ఇద్దరు స్త్రీలుగూడ పోలీసు కస్టడీలోకి తీసుకోబడినారు.

ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్-ఆంధ్రప్రదేశ్

చిట్ టెండర్ ప్రకటన

తిరిగి పిలువబడినది.

ఈ దిగువ నుదాహరింపబడిన భవన నిర్మాణ పనులకై పి.డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండియు, పేరొందిన కంపెనీల నుండియు సీల్డు టెండర్లు కోరబడ్డది. వ తేది పగలు పండ్రెండు గంటల వరకు తీసికొనబడును. నిర్మాణ సంబంధమైన నియమములు, సైపు చేయబడిన టెండర్ షెడ్యూల్సు చెల్లింపవలసిన వెల చెల్లించినమీదట, ఈ క్రింద నుదాహరింపబడిన కార్యాలయమున పని చేయు దినములందు ది. నుండి విక్రయింపబడును.

వరుస సంఖ్య	పనియొక్క పేరు	కంట్రాక్టు మొత్తము	ఎర్నెస్టు మొత్తము	కంటార్కిటు ఫారము	పనిపూర్తి చేయవలసిన కాలము
1.	వుమన్స్‌హాస్టల్- ఉస్మానియా యూనివర్సిటీ	రు. 79,000	రు. 1975-00	కె-2	4 మాసములు
2.	నాన్ రెసిడెంట్ స్టూడెంట్ సెంటర్ ఉస్మానియా యూనివర్సిటీ	రు. 57,900	రు. 1278	కె-2	4 మాసములు

సయ్యద్ అలీ అక్బర్

యూనివర్సిటీ ఇంజినీరు, యూనివర్సిటీ బిల్డింగు డివిజన్ ఉస్మానియా యూనివర్సిటీ.

అబిడ్‌రోడ్‌లోని మూసాబిల్డింగ్సునందు

18.12-1960 ఆదివారము జరుగు

గొప్పవేలం అమ్మకమును తప్పక దర్శించండి?

హైద్రాబాద్ నవాబుల ప్యాలెస్‌లనుండి సేకరించబడిన అపురూప వస్తువులు. క్యూరియోలు, పూర్వపు వైనా మారబుల్స్ మరియు కంచు విగ్రహములు, ఇంగ్లీషుక్రాకరీ, గ్లాస్ వేర్, ఇ.పి. వేర్, చాందిలరీలు, బాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఐరన్ సేఫ్స్, ఎలక్ట్రిక్ పంఖాలు, వివిధగృహముల అలంకరణ వస్తువులు మరియు డ్రాయింగ్ డైనింగ్, బెడ్‌రూమ్, ఆఫీసు పర్నిచర్ గలదు.

డిసెంబర్ 16, 17 తేదీలు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

బ్రాంచి: మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, ఫోన్ నెం. 4849

తూర్పు మానేరు గ్రామాధికార్ల సమావేశం

ఆమోదింపబడిన తీర్మానాలు

మంథెన, డిసెంబర్ 13

మంథెన తాలూకా మానేరు తూర్పు గ్రామాదుల గ్రామాధికార్ల సంఘము సర్వసభ్యసమావేశము శ్రీ గూడెపు జగన్నాథరావు అధ్యక్షులవారి అనుమతితో శ్రీదుద్దిళ్ళ రాధాకిష్టయ్య వతన్ దారుగారి అధ్యక్షతన చింతకాని గ్రామములో జరిగి కొన్ని తీర్మానములు చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించినది.

సమావేశమునకు ఈదిగువ సభ్యులు హాజరయినారు:

గూడెపు జగన్నాథరావు అధ్యక్షులు చింతకాని. యీదుల పెద్దిరాంచందర్ రావు ఉపాధ్యక్షులు కాళేశ్వరం, వికునూరు రామేశ్వరరావు కార్యదర్శిగారు, సూరావరం దుద్దిళ్ళ రాధాకిష్టయ్య దన్నెవాడ, మారుపాక జగన్‌నాథరావు వతన్ దారుగారు చింతకాని, యం. మధుసూదన్ రావు, శంకరయ్య, సయ్యద్ ఖాసిం పట్వారి, యస్. నారాయణ మొ॥ మాలి కొత్వాలి, కే. మల్లారెడ్డి, మొ॥ మాలి శాకేశ్వరం, బాపురావు మొ॥ మాలి చింతకాని, రంగయ్య మొ॥ మాలి కొత్వాలిచింతకాని, పి.రామారావు పట్వారి కానుగపెల్లి, మహమూద్ ఖాన్ మొ॥ మాలి కొత్వాలి పత్రెల, అహమద్ ఖాన్ పట్వారి పంకెన, ముకుందరావు పట్వారి పతిమెల, వీరారెడ్డి మొ॥ మాలి కొత్వాలి ముత్తారం, అజంఖాన్ మొ॥ మాలి కొత్వాలి పంకెన పి. కిషన్ రావు పట్వారి కుదురుపెల్లి, యీ మనోహరరావు సభ్యులు.

నీరదిల నేతనముల అభివృద్ధి గురించి మజుకూరీలకు ఇచ్చు విధానముపై యిసాంపోగా మిగతా 86 రూపాయలు బకాయాయుక్తముగా ఇవ్వవలెనని ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానించనైనది.

సభ్యత్వము త్వరలో పూర్తి చేయుటకు గ్రామాధికార సభ్యులను కోరుచు తీర్మానించనైనది.

ప్రభుత్వమువారు మంజూరు చేయబడినరహదారిమరియు భోజనఖర్చులు మరియు తపాల బిళ్ళల ఖర్చులు ఈ ప్రాంతములో ఇంతవరకు దొరుకుట అమలులోకి రానందున మంజూరి అయిన తేది లాగాయతు నేటివరకు లెక్కప్రకారము ఇచ్చుటకు ప్రభుత్వం వారిని అభ్యర్థిస్తూ కేంద్ర సంఘమువారిని త్వరగా పైఅంశమును అమలులో పెట్టించగలరని కోరుచు తీర్మానించనైనది.

గ్రామాధికారుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించువారికి ప్రభుత్వమువారు నెలరుసుము మాఫీ ఇచ్చి యుండిరి. కాని అట్టి విధానము ఇంతవరకు అమలులోనికి రానులేదు. త్వరలో అమలులోకి తీసుకరావలయునని విద్యాశాఖవారిని కోరుచు కేంద్ర సంఘమువారు ప్రభుత్వమువారిని ప్రోత్సహించి అమలులోనికి పెట్టించగలరని విజ్ఞప్తి చేయనైనది.

జేచిరాగు గ్రామాదుల హక్కెమాలి కానాగురించి వతన్ దారి విధానమును రద్దుపరచి ప్రభుత్వము వెర్గు నుండి అట్టి గ్రామాలకు గుమస్తాలను నిర్ణయించుచున్నారు. లేదా వతన్ దారు స్వయముగా పనిచేసినప్పటికి అస్సలారిసుల్సు ఇస్కీలు బరాయింపా పెట్టి గుమస్తాసుల్సు రెండు వంతులు యిస్కీలు ఇస్తూవున్నారు. ఇది కేవలం అన్యాయము జేచిరాగు గ్రామాల గురించి ఆబాదిగా వున్న గ్రామాదులకు చేయవలసినంత పని చేయుటమాతప్పదు. రెండవది గ్రామములో నూటికి 80 వంతులు భూమి సేద్యములో వున్నప్పుడు పనులు తగ్గటానికి వీలులేదు. కావున ప్రభుత్వమువారు యిట్టి జేచిరాగు గ్రామాదులను పరిసర ఆబాది గ్రామాదులలో (శివారు) విలీనీకరణముచే యించటమైన లేదా పాత వతన్ దారి విధానమును అమలులో వుంచటమైనా చేయుటకు ప్రభుత్వమువారిని కోరుచు ఇందు గురించి తగినశ్రద్ధతీసుకొనుటకు కేంద్రగ్రామాధికార సంఘమువారిని అభ్యర్థించనైనది.

గత సమావేశములో చర్చించిన ప్రకారం స్కేలు పెంచింపు గురించి తగినంత శ్రద్ధ తీసుకొని త్వరలో స్కేలు పెంచింపువిధానము అమలులో పెట్టించుటకు కేంద్రసంఘమును కోరుచు ప్రభుత్వమువారినికూడ పై విషయము త్వరలో అమలులోకి తేగలందుకు విజ్ఞప్తి చేసుకోనైనది.

మంథెన తాలూకా మానేరు తూర్పు గ్రామాదులు తాలూకా కేంద్రమునకు దాదాపు 25 నుండి 60 మైళ్ళ దూరము ప్రభుత్వ పనులు నెరవేరుటకు గ్రామాధికారుల ట్రైనింగు సమావేశములు మరియు తదితర కార్యములలో తాలూకా కేంద్రమునకు నెలకు రెండు మూడు పర్యాయములు పోవటము ముఖ్యము. ముఖ్య విషయమేమనగా యీ గ్రామాదుల నుండి తాలూకా కేంద్రమునకు వెళ్లుటకు రహదారి సౌకర్యములు లేకపోవటమేగాక మానేరునది అడ్డము. ఈపరిస్థితులలో ఇన్నిసారులు ఇంత దూరమునుండి గ్రామాధికారులు తాలూకా కేంద్రమునకు హాజరుకావటము ఒక దుర్భర సమస్యగా వున్నది. కావున ప్రభుత్వమువారిని మొలాటి సమావేశములు ట్రైనింగులు అయినప్పటికి రెవిన్యూ సర్కిల్ వారిగా అధికారులు తేది నిర్ణయించి పనులు నెరవేర్చించగలరని కోరనైనది.

గ్రామ వార్తలు

యువజన కాంగ్రెసు ప్రచారము

మహబూబ్‌నగరం, డిసెం 14

యిటీవల మహబూబునగరం తాలుకా యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బి. జంగయ్య, మరియు జిల్లా యువజన కాంగ్రెసు జెనిరేటు శ్రీ జి. వెంకట్రావుగారలు ఈ తాలూకాలోని గ్రామాలు అనగా, జడ్‌చర్ల, కావురంపేట, గంగాపురం, కోడ్గల్, లింగంపేట, ఆలూరు, బూస్తుపల్లి, తాడిపర్తి, కరువెన, భూత్‌పూరు, దివిటిపల్లి, మనెబోయిని పల్లి, జానంపేట, మూసాపేట, ఎదిర, అప్పన్నపల్లి, యన్ మన్‌గండ్ల, నవాబుపేట, రాజాపురం, కుచ్చరుకల్లు, పోలేపల్లి గ్రామాలు పర్యటనచేస్తూ యువజన కాంగ్రెసు ఆశయాలు ప్రజలకు తెలుపుచు, యువజన కార్యకలాపములు నడుపుటకు గ్రామాదులలో ప్రతినిధులను ఏర్పాటుచేశారు.

మాచర్లలో గ్రామ కాంగ్రెసు కమిటి యేర్పాటు

(స్వ. వి.)

మహబూబునగర్, డిసెం 14

శ్రీయుతులు కె. శిద్ధిలింగప్ప మహబూబు నగరం జిల్లా కాంగ్రెసు కమిటి అధ్యక్షులు, పాగ పుల్లారెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కమిటి జెనిరేటు గారలు ఈ గ్రామం దయచేసి ప్రజలకు కాంగ్రెసు సిద్ధాంతాలను, మరియు కాంగ్రెసు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలద్వారా చేసినపనులను, కాంగ్రెసు చేసిన త్యాగాలను విశదపరుస్తూ ప్రజలను కాంగ్రెసు సంస్థలో చేరి పనిచేయుటకు కోరారు. కొందరిని అధ్యక్షులవారు స్వయంగా కాంగ్రెసు సభ్యులనుగా చేర్చారు. యింతే కాకుండ ఈ గ్రామంలో కాంగ్రెసు కార్యక్రమాలపాలు జరుపుటకు క్రింద కనుపరిచినవారిని గ్రామ అడ్‌హాక్ కమిటి సభ్యులుగా యేర్పాటు చేశారు.

లింగం రామయ్యగారు అధ్యక్షులు, బహద్దూరు రెడ్డిగారు ఉపాధ్యక్షులు నారాయణగారు కార్యదర్శి. సభ్యులు ప్యాటగోడు నాగప్పగారు, గుడికాడి తిప్పన్నగారు, ఆదెన్నగారు, శివారెడ్డిగారు.

బస్సుస్టాండ్‌లో ప్రయాణీకుల ఇబ్బంది

మహబూబునగరం డిసెం 14

స్థానిక బస్సుస్టాండ్‌లో సరియగు సమయానికి బస్సులు బయలుదేరుటయును తెలుపుటకై సైంబోర్డ్ లేనందున బస్సులరాక పోకల గురించి ప్రయాణీకులకు తెలియక ఇబ్బందిపడుచున్నారు. స్టాండ్‌నుండి బయలుదేరుచు బస్సులకు ఆయా గ్రామాలకు బయలుదేరుగ్రామాల పేర్లుగలబోర్డులు లేనందువల్లడిపోనుండివచ్చిన ప్రతిబస్సుఅంటూ దగ్గరికి ప్రయాణీకులు గుంపులు గుంపులుగా బయలుదేరి ఏపూరి బస్సు శ్రమపడుచున్నారు. ఈసందర్భములో టేబు దొంగలు ప్రయాణీకుల జేబులనుండి డబ్బు కొట్టివేసూ ఉన్నట్లు తెలిసినది. స్టాండ్‌లో వెలుతురు సౌకర్యం లేకపోవుటవల్ల రాత్రి సమయములో ప్రయాణీకులు మరీ ఇబ్బంది పడుచున్నారు. జిల్లా కేంద్రస్థానములో నున్న ఈస్టాండ్‌నుగూర్చి ఆర్.టి.సి. అధికారులు శ్రద్ధ తీసుకొని ప్రయాణీకుల ఇబ్బందిన దూరము గావించుట ఎంతైనా అవసరము అని ఇక్కడ భావింపబడుచున్నది. (స్వ.వి)

మహబూబునగరంజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని పర్యటన

(స్వ. వి.)

మహబూబ్‌నగరం, డిసెం 14

శ్రీయుతులు కె. శిద్ధిలింగప్ప జిల్లాకాంగ్రెసు కమిటి అధ్యక్షులు, పాగపుల్లారెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కమిటి జెనిరేటు కలిసి తాలూకా గద్వాలలోచేరిన గ్రామాలు పెద్దపల్లి, ధరురు, మిట్‌దొడ్డి, పుప్పెరు, యల్‌పూర్, మోల్‌తకల్, మాచర్ల, పాల్‌వాయి గ్రామాదులలో పర్యటనచేయుచు, బహిరంగసభలద్వారా ప్రజలకు కాంగ్రెసు ఆశయాలు కాంగ్రెసు సంస్థ సాధించిన కార్యసాధనాలు తెలుపుచు ఎల్లప్పుడు కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయుచు ఈ తాలూకామండి వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించి దేశ సౌభాగ్యమునకు పాటుపడాలని కోరినారు గ్రామగ్రామమున శ్రీ వారలకు బ్యాండు వాయిద్యాలతో వేలాది ప్రజలు ఘనమైన స్వాగతము యిచ్చారు.

మేరవాండ్ల సంఘస్థాపన

మహబూబ్‌నగరం, డిసెం 14

వారము రోజుల క్రిందట మహబూబునగరములోని మేరవాండ్లంతా సమావేశమై దిగువ కార్యవర్గమును ఏర్పరచి ఒక సంఘమును స్థాపించుకొన్నారు:

కొత్తపల్లి నారాయణ అధ్యక్షులు, ఏ. సత్తయ్య ఉపాధ్యక్షులు, శ్రీబసప్ప కార్యదర్శి, సభ్యులు: కె. చిలుకయ్య, కె. చంద్రయ్య, డి.లక్ష్మీనారాయణ. (స్వ. వి.)

బంజార హాస్టల్‌లో దొంగతనం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 14

ఈమధ్య బంజార హాస్టల్‌లో ఒక దొంగతనము జరిగినది. తనది రంగాపురం గ్రామం అచ్చంపేట తాలూకాలోనిదని ఈదొంగ తొలుత నటించి హాస్టల్‌లో పండుకొనినాడు. దొంగిలింపబడిన వస్తువులు ఇవి:

రెండు పెన్నులు, హాస్టల్ మొత్తం లెక్క నోటుబుక్, కమీజులు ఐదు, తువ్వాళ్లు రెండు, బనీనుబకటి, ఒకటి ఇర్దర్ పైజామాషర్టు, మూడుప్యాంట్లు బుషర్టుఒకటి, పంచెలు రెండు, అండర్ వేర్ ఒకటి. ఇవి మొత్తం 12రూపాయల విలువగలవి.

శివ్వంపేట గాంధి వైద్యాలయం

సంగారెడ్డి. డిసెంబర్ 14

నవంబరు 9 వ తేదీ శుక్రవారము సాయంత్రము 6న్నర గంటలకు శివ్వంపేట గ్రామమున గాంధివైద్యాలయ ఆరంభ సమావేశము గ్రామ పంచాయతి అధ్యక్షులు వీరయ్యగారి అధ్యక్షతన జరుపబడెను. ఈసమావేశములో ఎం. దేవీప్రసాదు, హిందీ సారస్వత ప్రచారకులు అగమత్యు గారు పాల్గొనియుండిరి. గ్రామప్రముఖులు తదితర ప్రజలనేకులు సభకువచ్చియుండిరి. పంబాలపాపయ్య వైద్యులు చేయుచున్న వైద్యసేవను కొనియాడిరి. ఆయుర్వేద వైద్యము మన దేశ ప్రాంతములకు సంబంధించిన వాతావరణకు అక్కడ జన్మించినవారి శారీరక మానసికములకు తగునట్లుగా మూలికల ఉపయోగమైనదిగా యుండును. గాంధిజీ వైద్యవిధానము వారియుద్దేశములు ఈవిధమైనవే కావున శివ్వంపేట గాంధి వైద్యాలయ సేవ గొప్పదని తమ ఉపన్యాసమున తెలిపిరి. వైద్యాలయమునకు గ్రాంటు దొరకుటకై ప్రయత్నాలుకావాలని ఆయుర్వేద వైద్యమునందలి ప్రాముఖ్యమును గూర్చి దేవీప్రసాదు గారు తెలిపిరి.

ఆధునిక విజ్ఞాన శాస్త్రం

ప్రజానీకానికి అందించటానికి గ్రంథ ప్రచురణ కర్తలు పూనుకోవాలని

డా॥లక్ష్మణస్వామి మొదలియార్

మద్రాసు, డిసెం 14

ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాలను సామాన్య ప్రజానీకానికి అందజేయటానికి నేటి గ్రంథ ప్రచురణ కర్తలు, విక్రేతలు పూనిక వహించాలని మద్రాసు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రఖ్యాత విద్యావేత్త డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ కోరారు.

అమెరికా సమాచారశాఖవారు మద్రాసు (యునివర్సిటీ పరీక్షలహాలు)లో "అమెరికన్ బుక్‌షాప్" అనే పేరుతో ఏర్పాటు చేసిన అమెరికన్ గ్రంథ ప్రదర్శనానికి ఈమధ్య డాక్టరు మొదలియార్ ప్రారంభోత్సవము జరుపుతూ పై విజ్ఞప్తి చేశారు. అమెరికాలో ఇటీవల ప్రచురణ అయిన 5,000 పుస్తకాలతో ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయటములో మద్రాసు పుస్తక విక్రేతల సంఘము, దక్షిణ భారత ప్రచురణకర్తల సంఘము, దక్షిణ భారత గ్రంథ పరిశ్రమల మండలి, యు.ఎస్.ఐ.ఎస్. తో సహకరించినవి.

హాస్య రస ప్రధానమైన పుస్తకాలు మొదలు శాస్త్ర సంబంధమైన వాటివరకు అనేక రకాల పుస్తకాలతో అమెరికాలో పుస్తకాల దుకాణము నమూనాలో ఏర్పాటు చేసిన ఈఅమెరికన్ గ్రంథ ప్రదర్శనం ఈ దేశంలో పుస్తకాల విక్రేతలకు, దుకాణాల విషయంలో ఉత్సాహ ప్రోత్సాహాలు కల్గిస్తుందన్నారు డాక్టర్ ముదలియార్. ఈ "బుక్‌షాప్"లో పాఠకుని కంటిని ఆకర్షించటానికి పుస్తకాలు పెట్టిన తీరు చాల ముఖ్యమైనదనీ, గమనించదగ్గదీ అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన అమెరికన్ కాన్సల్-జనరల్ డాక్టర్ థామస్ డబ్ల్యు. సైమన్సు ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యమనే భవన నిర్మాణములో పుస్తకాలు ఇటుకల వంటివనీ, కనుక అవి అమెరికాకు ఎంత అవసరమో ఇండియాకూ అంత అవసరమనీ అన్నారు ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ప్రజాభిప్రాయాన్ని విశ్వాసాలను, ఆలోచనలను వెలిబుచ్చేవి పుస్తకాలే" నన్నారు.



మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసంబర్ 14

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	50-20 52-00
గర్కులు	40-00 42-00
పాలకుర్కులు	46-00 59-00
24 నంబర్లు	64-00 66-50
బంగారుతీగెలు	61-50 65-50
గుజ్జులు	51-00 61-50
గొట్టెబియ్యం	39-50 42-00
కుసుమబియ్యం	58-10 58-50
దొడ్డుబియ్యం	47-50 50-00
పెంబర్లు కో॥	51-00 53-00
సాంబర్లు	61-50 66-50
కొత్తసాంబర్లు	54-00 57-00
మాకలు	80-00 40-00
వరంగల్ సాం॥	72-00 78-00
బన్సిగోధుమలు	65-00 70-00
కుస్మలు	60-00 64-00
కందులు పెద్దవి	39-00 44-00
కందులు చిన్నవి	38-00 38-00
మినుములు	48-00 48-00
పెసగలు	44-00 47-50
తెల్లం కో॥	35-00 48-00
పెసళ్ళు కో॥	41-00 46-00
తెల్లజొన్నలు	43-75 47-80
పచ్చజొన్నలు	33-00 34-40
మిరపకాయలు	120-00 170-00
పసుపు	108-00 108-00
ఉల్లిగడ్డ కో॥	15-00 25-00
చింతపండు కో॥	50-00 90-00
నల్ల పులువలు	87-00 89-00
తెల్లనువ్వులు	112-00 125-00
నద్దలు	38-75 40-00
పెద్ద కందిపప్పు	59-84 60-78
చిన్న కందిపప్పు	49-12 53-58
పెసగపప్పు	54-43 55-87
పెసరపప్పు	58-94 59-84
మినుపపప్పు	62-52 64-30
అముదాలు	66-00 67-00
లంకపిండి	41-97 42-87
ఇలాతిదాన చ॥ 1క	71-00 74-00
యెర్రనువ్వులు	108-00 109-00
యెర్ర బొబ్బర్లు	50-00 51-00
అల్లం	
యెల్లిగడ్డ	40-00 60-00
పల్కునూనె	188-75 00-00
ధనియాలు	80-00 100-00
శర్కరిగోధుమలు	68-00 70-00
లంకపప్పులు	39-00 40-00
యెర్రగోధుమలు	48-50 50-00
పత్తిగింజలు	34-50 35-50
శర్కరిలు	68-00 60-00
లంకపప్పు	39-00 40-00

ఈధరలు యీరోజు అయిన రలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పనచ్చును; తెప్పించుకో వచ్చును.

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4830

హైద్రాబాద్, డిసంబర్ 14

బంగారం	183-25
అశోక్ చీపులు	133-50
సవరను	69-00
వెండి 100 తుః	226-00
చిల్లర	2-31

రైలు ఫుట్ బోర్డుపై ప్రయాణించిన వ్యక్తికి గాయాలు

హైద్రాబాద్, డిసెం 14

విశాఖాపట్నం-చింతగడ్డ రైల్వే స్టేషన్‌లమధ్య లోకల్ ట్రైను ఫుట్ బోర్డుపై ప్రయాణించే ఒక వ్యక్తి సిగ్నల్ పోస్టుకు తగిలి తీవ్రంగా గాయపడినాడు. ఈతని పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నది. పేరు మొయినొద్దీన్.

గుంటూరు జిల్లా హరిజన కాంగ్రెస్ మహా జనసభ

హైద్రాబాద్, డిసెం 14

డి. 10-12-60 తేదీన హైదరాబాద్ హోటల్ వుడ్‌లాండ్సులో శ్రీ అళ్ళ చలమాదాసుగారి అధ్యక్షతన సమావేశమై 1961 సం॥ జనవరి చివర వారములో గుంటూరుజిల్లా హరిజన కాంగ్రెస్ మహా జనసభ జరుపుటకు ఈ క్రిందివారిని ఆహ్వాన సంఘముగా ఎన్నుకొని ఈ ఆహ్వాన సంఘమునకు అన్ని అధికారములిచ్చుచు తీర్మానించడమైనది.

అధ్యక్షులు:- శ్రీ అళ్ళ చలమాదాసుగారు, ఉపాధ్యక్షులు:- శ్రీ నూతక్కి వెంకటేశ్వర్లుగారు, కార్యదర్శి:- శ్రీ మాదాసు నాగయ్యగారు, జాయింటు కార్యదర్శి:- శ్రీ గొట్టిపాటి ఆనందరావుగారు ఖజానాదారుడు:- శ్రీ నాయుడుగారు, (మన్నవపంచాయతీ బోర్డు ప్రసిడెంటు).

నగర వార్తలు

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సికింద్రాబాద్ వింటర్ కార్నివాల్

పాత విద్యార్థి సంఘం ప్రభుత్వ ఉన్నత పాఠశాలవారి తరపున తేది. 10-12-60న జరిగినటువంటి "వింటర్ కార్నివాలు"కు శ్రీ జేమ్సు గారు ప్రారంభోత్సవము చేసినారు. ఇంకను శ్రీ సిరిగాము సత్యనారాయణ (ఎక్స్. మేయర్) గారు శ్రీ అనంత బుచ్చన్నగారు (ప్రెసిడెంట్, ఆఫ్ సికింద్రాబాదు, ఎడ్యుకేషన్ కమిటీ) శ్రీ వేదప్రకాశ్ గారు (గ్రేటర్, హైద్రాబాదుమేయర్) గారు మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలయొక్క ప్రధానోపాధ్యాయుడుగారలుచేయూ తనిచ్చి, దిగ్విజయముగా జరిపించినారు. మరియు గ్రేమ్సు మాష్టరుగారు, ఎన్. సి. సి. మాష్టరుగారు. ఏ. సి. సి. మాష్టరుగారలు జనరల్ డిసిప్లిను చూచుకొన్నారు. వింకా. వె. ను గురించి చాలా కష్టపడినవారు యస్. బాలచందరన్ గారు, ఆర్. కృష్ణమూర్తిగారు, టి. సోమరాజుగారు, కె. రామరాజుగారు, యాదగిరిరాజు గారు, టి. ఆర్. రాధాకృష్ణగారలు.

పై సంఘము తరపునుంచి వీరందరికి, శ్రీ కె. నారాయణరాజుగారు (కార్యదర్శిగారు) కృతజ్ఞతలను తెల్పినారు.

ఆధునిక యాత్రా స్థలం భాక్రా

శ్రీ వినోబాజి నిర్వచనం

వారణాసి, డిసెం 14

ఆధునిక యాత్రా స్థలం భాక్రా నంగల్ అని ప్రధాని నెహ్రూ చేసిన వర్ణన సరిగాలేదని ఆచార్య వినోబా భావే అన్నారు.

నిన్న శ్రీ భావే సేవాపురిలో మాట్లాడుతూ ఈప్రాజెక్టువల్ల ధనికులు బీదవారు లాభపడితే పడవచ్చునని కాని యాత్రాస్థలం అనదగినచోట ధనిక బీద తారతమ్యాలుండరాదన్నారు. ఉదాహరణగా త్రివేణి (అలహాబాద్)ను పేర్కొంటూ త్రివేణి సంగమంలో అంతా స్నానంచేయవచ్చన్నారు.

భాక్రాక్రింద దాదాపు పది మిలియన్ ఎకరాల భూమికి నీరు లభించగలదని ఈభూమిలో

రేపే విడుదల



(గేవాకలర్ నృత్యములు) (తెలుగు)

కమల్ హైద్రాబాదు — **ప్యారడైజ్** సికింద్రాబాదు

మార్కండేయ వరంగల్ — **మోహన్** నిజామాబాదు

ఆటలు: 2-30, 6-0, 9-30.

కమల్ లో మాతనరేట్లు: రు. 3/50, 2/50, 2/- 1/50, 1/- 0-50. న పై.

Trupix. —ఈ సు ఇండియా విడుదల

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం డిసెంబర్ 15

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ఫ్ట్యూన్స్, 8-35 సంగీత పరిచయ కార్యక్రమం. 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 విజయవాడవలె, 1-50 తె-వా, 2-00 బాపూరావ్: ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, సమా

3-45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే), 4-15 ప్రసార ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 బాపూరావ్: ఖయాల్, 7-30 నేను-నాదైవము ప్రసంగము, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ఢిల్లీనుండి రిలే 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 తెలుపు, నలుపు నాటిక ఉర్దూ మాతృక: రేవతి శరణ్ శర్మ 10-15 బాపూరావ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 అలమేలూ వెంకటేశన్, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 అలమేలూ వెంకటేశన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 నౌకాదళదినోత్సవం రూపకము (విజయవాడనుండి రిలే) 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-3, వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వాసా కోదండపాణి: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే), 1-00 వాసా కోదండపాణి: నాదస్వరం, 1-30 విశ్వవిద్యాలయాలకు (ఆంగ్లంలో) 1-50 తె.వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-30 వయొలిన్, 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 నౌకాదిన సందేశము, (ఆంగ్లంలో) 9-00 ఆం. వా, 9-15 నౌకాదళ దినోత్సవం, రూపకము, 9-30 జాతీయ నాటక కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే) 10-15 ప్రకటింపబడును, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆహార ధాన్యాల ధరలు

గాభరా పడాల్సినంతగా తగ్గలేదని శ్రీ పాటిల్

కొత్తఢిల్లీ, డిసెంబర్ 14

ఆహార ధాన్యాల ధరలు గాభరా పడవలసినంతగా తగ్గలేదని ఈ తగ్గుదలను నిరోధించవలసిన పరిస్థితి ఇంకా ఏర్పడలేదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ పార్లమెంటు ఆహార వ్యవసాయసలహాకమిటీ సమావేశంలో తెలిపారని తెలుస్తున్నది.

శ్రీ పాటిల్ ఆహారధాన్యాలధరలు ప్రభుత్వంచర్య తీసుకొనవలసి నంతగా తగ్గలేదని అట్టి భయాందోళనల అవసరంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని కనిపెడుతూనే ఉన్నదని రైతులు ప్రహోజనాలు దెబ్బ తినకుండా చూస్తుందని అన్నారు. ——

హైద్రాబాదు రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ పిల్లలకై చిత్రకళా ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయగలదు. పిల్లలలో చిత్రకళాభిరుచిని పెంపొందించేందుకై ఈ కార్యాన్ని రోటరీ క్లబ్ వారు గత సంవత్సరం గూడా చేపటారు.

తెలంగాణాలో మూడు పశు సంవర్ధక క్షేత్రాలు

కడమ్, మూసి, రాజోలి బండప్రాజెక్టు స్థలాలలో

హైద్రాబాద్, డిసెం 14

పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ పి. ఎమ్. ఎస్. నాయుడు ఈ వెల 9 నుండి 10 వరకు కడమ్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యటించారు. ఈప్రదేశంలో పశుసంవర్ధక క్షేత్రాల ఏర్పరచే ప్రతిపాదన కలదు. స్థల నిర్దేశమునకై శ్రీ నాయుడుఈప్రాంతాన్ని పరిశీలించడంలో ఆదిలాబాద్ జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఇస్తైకారుద్దీన్ అహ్మద్ వెంబడి కలరు. తహసీల్ పూర్ పెద్దూర్ ఇట్టిక్షేత్రాల ఏర్పాటుకు అనువగు స్థలాలుగా భావింప బడుతున్నాయి.

ఈ సంవత్సరం అంతం కాకముందే ఈ క్షేత్రం ఏర్పరచ బడగలదు. కడమ్ ప్రాజెక్టు ప్రాంతంలో వ్యవసాయపు పనులకై ఈ క్షేత్రంనుండి రైతులకు మేలురకం పశువులు సరఫరా చేయబడగలవు. ఈ స్కీము అమలుకై రు. 8 లక్షలు ప్రత్యేకించ బడినవి.

పశుసంవర్ధక డైరెక్టర్ కడమ్ వద్ద అనధికారులను కలసి వారికి గల అభిప్రాయాల గ్రహించారు.

తెలంగాణా ప్రాంతంలో మూసి రాజోలి బండప్రాజెక్టుల క్రింద మరో రెండు ఇట్టి క్షేత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకొంటున్నది.

శ్రీనగర్ వర్కి గ్రామోదయ సంఘ వ్యవహారాలు

కొన్ని ఆరోపణలకు కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి సమాధానం

హైద్రాబాద్, డిసెం 14

శ్రీనగర్ వర్కి గ్రామోదయసంఘ కార్యదర్శిగా శ్రీ గాలి కృష్ణమూర్తి గారిలా తెల్పుచున్నారు:—

శ్రీనగర్ వర్కి గ్రామోదయసంఘ పునర్నిర్మాణ అవశ్యకత అను శీర్షికతో సంఘట్రస్టీగా సభ్యులుగా నున్న శ్రీ గడ్డిపాటి శివరామయ్య 1960 డిసంబరు 9వ తేదినప్రచురించిన వ్రతికాప్రకటనలో చేసిన నిందారోపణలు కేవలము సత్యదూరములనియు దురుద్దేశ్యములతో చేసినవనియు సంఘ కార్యదర్శినైన నన్నూ అధ్యక్షురాలైన శ్రీమతి సీతాకుమారిగారిని సంస్థను న్యూనతవరుచుటకు చేసిన కల్పనలని తెలియజేయుచున్నాను. చరఖాల నిమిత్తము ప్రభుత్వము మా సంస్థకు అమ్మకముచేసిన 1003 ఘ.అ. గల కలపలో ఇంతవరకు సుమారు 200 ఘ. అ. మాత్రమే మేముస్వాధీన పరచుకొనుటయైనది. ఈ రూపేణ స్వలాభాపేక్షతో మేము గాని మా సంస్థగాని ప్రభుత్వమును మోసము చేసి కలపను అమ్మకము జరిపియుండలేదు. వ్యక్తిగత అభిప్రాయ భేదములను పురస్కరించుకొని కాంగ్రెసు సంస్థను ఖాదీబోర్డును కమీషనువారిని కించపరచవలె ననెడి సంకల్పముతో శ్రీ శివరామయ్య మరియు అభివృద్ధి నిరోధకులై కమ్యూనిస్టులతోచేతులు కలిపి ఫారెస్టు కంట్రాక్టర్ కరీమ్‌తో 7 కట్టెలను కొట్టించి వడ్డెవారి సహాయముతో మా కట్టెలతో జతపరిచి ఫారెస్టు ఆఫీసర్ చేత ఆప్తుచేయించడం జరిగినది. ఈవిషయమై మేము అధికారులకు ఫిర్యాదు చేశాము. తగు విచారణ జరుగుచున్నది. ఈ తరుణములో శివరామయ్య కల్పించిన కట్టుకథ నిజస్వరూపము తెలుసుకోవలసిన అవసరము ఎంతైనా ఉంది.

ఖాదీబోర్డు కమీషన్ వారి సలహాననుసరించి కర్రీ, కళాయి పద్ధతులలో అంబరు చరఖాలను మార్పు చేయవలెనను ఉద్దేశ్యముతో మా సంస్థనుండి చరఖాలను హైద్రాబాదులోని పారిశ్రామిక సహకార సంస్థల ఫెడరేషన్‌కు పంపడమైనది. యీ నిసత్యాన్ని గుర్తించక మా సంస్థపై నిందారోపణలుస్థ చేశారు.

సంస్థ స్థాపించిన నాటినుండి జరిగిన సంఘ సమావేశములకు హాజరై కార్యకలాపములను లెక్కలను ఆమోదించినట్లు సంతకములను పెట్టిన ఈ సభ్యుడే సమావేశములే జరుగలేదనియు, లెక్కలు చూపబడలేదని ప్రకటించుట ఆశ్చర్యకరము. ఇదియుగాక సంస్థ లెక్కలన్నియు ప్రతి సంవత్సరము చార్టెడ్ అకౌంటెంట్‌చే ఆడిట్ చేయబడుచున్నవి.

నిజామాబాదు జిల్లాలో ఖాదీగ్రామ పరిశ్రమలను నిర్వర్తించుచే గాక మా సంస్థ తరపున ఒక మాధ్యమిక పాఠశాలను కూడ నిర్వహించుచు ఈ ప్రాంతీయ ప్రజలకు ఎంతో సేవ జేయుచున్న విషయము ప్రజలు ఎరుగుదురు. —...

కరీంనగర్ జిల్లాలో చిన్న మొత్తాల పొదుపుఉద్యమం

హైద్రాబాద్, డిసెం 14

మనరాష్ట్రములో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో కరీంనగర్ జిల్లా అగ్రగామిగా ఉన్నది. ఈ జిల్లా లో రు. 1276080 వసూలయినవి.

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి

నిర్మాణపు పనులు పూర్తయాక వయోజన (సాంఘిక) విద్యాశాఖ తెరవబడుతుంది. పుస్తక చలన చిత్ర ప్రదర్శనలు, ఉపన్యాస కార్యక్రమాలు మొదలైనవి నిర్వహింపబడుతున్నవి.

ఈ గ్రంథాలయం ఇటీవలనే తెరువబడినా చాలా ప్రాముఖ్యత పొందగలిగింది. తెలుగుపుస్తకాల యూనియన్ శ్యాటలాగు, గ్రంథవివరణ పట్టికల తయారీ మొదలైన పనులు యీగ్రంథాలయంలో జరుగుతున్నవి.

ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం పిల్లల పుస్తకాల రచనా పద్ధతులలో రచయితలకు శిక్షణ ఇచ్చేనిమిత్తం రెండుసార్లు శిక్షణతరగతులు నిర్వహింపబడినవి. తదవకు 20 మంది చొప్పున రచయితలు శిక్షణపొందారు. మొత్తం 45 పుస్తకాలు రచింపబడినవి; వాటిలో కొన్ని ప్రచురింపబడినవి.

జిల్లా కేంద్ర గ్రంథ భాండాగారులను స్థానిక గ్రంథాలయసంస్థల కార్యదర్శులుగా నియమించడం, కేంద్ర గ్రంథాలయాలను తనిఖీ చేయడం, శాఖాగ్రంథాలయాలను తనిఖీ చేయవలసిందిగా జిల్లాకేంద్ర గ్రంథభాండాగారలను కోరడం, గ్రంథాలయ పన్ను వసూళ్ళు శీఘ్రంగా జరిగి స్థానిక గ్రంథాలయసంస్థ నిధులకు చెల్లింపబడునట్లు చూడటం మొదలైన 1960 వ సం.వు. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టనిబంధనలు చాలా అమలు పరచబడినవి. ఈచట్టంక్రింద ముసాయిదా నిబంధనలు రూపొందింపబడినాయి. ఇవి ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలోనున్నవి. ఇవి ఆమోదింపబడిన తర్వాత రాష్ట్ర గ్రంథాలయ సంఘం నిర్మాణం స్థానిక గ్రంథాలయసంస్థల పునర్వ్యవస్థీకరణ మొదలైన మిగతా నిబంధనలు అమలు పరచబడతాయి.

లిఖిత ప్రతుల ప్రచురణకై సాధ్యమైనప్పుడల్లా అవసరమైన గ్రాంటులు మంజూరు చేయబడుతున్నది. జీవదాలైన కవులకు, కళాకారులకు ఆర్థిక సహాయం చేయబడుతున్నది. పుస్తకాలు, బల్లలు, కుర్చీలు మొదలైన సామగ్రి తదితరపరికరాల కొనుగోలుకై ప్రముఖ గ్రంథాలయాలకు ప్రత్యేక గ్రాంటులు ఇవ్వబడుతున్నవి. ప్రయివేటు అధ్యర్యంక్రింద వున్న గ్రంథాలయాలకుకూడా వార్షిక గ్రాంటులు ఇవ్వబడుతున్నవి.

ఈవిధంగా ఆంధ్రప్రదేశులో ముఖ్యముగా తెలంగాణా ప్రాంతంలో రెండు లేక మూడు సంవత్సరాల కాలంలో గ్రంథాలయోద్యమంలో సర్వతోముఖాభివృద్ధిసాధింపబడింది. ముమ్మందు యీరంగంలో ఇతోధికాభివృద్ధి సాధించడానికై అనేక పథకాలు సిద్ధంచేయబడుతున్నాయి.

వయోవృద్ధుల పోషణకు ప్రత్యేక వసతి గృహాలు

చుట్ట పక్కాలెవరూ చేరువలో లేని వయోవృద్ధులుంటారు. కొడుకులూ, కూతుళ్ళూ విదేశాలలో ఉంటున్న వయోవృద్ధులు కొందరుంటారు. బ్రిటన్‌లో ఇటువంటివారికి చాలా సేవా సంఘాలు సహాయపడుతూంటయ్. వీటిలో కొన్ని ధర్మ సంఘాలు. మత సంస్థల నిర్వహణలోని సంఘాలు కొన్ని-వృత్తి సంఘాలు ఇంకా కొన్ని, చర్చి ఆర్మీ ఆధ్వర్యాన 57 వసతి గృహాలున్నవి. వృద్ధులు ఎవరికి వారు విడివిడిగా శాపురం ఉండడానికి వీలయ్యే విడిభాగాలుంటవి ఈ వసతి గృహాలలో.

వయోవృద్ధులకు ఉపచారం చేసే 18,000 నిలయాలు న్నాయ్ బ్రిటన్‌లో, వీటిలోఓ వెయ్యి రెండవ ప్రపంచయుద్ధం తరువాత యేర్పడినవి.

వృద్ధులలో ఎక్కువమంది స్థానిక సంస్థల నిర్వహణలోని పోషణాలయాలలో ఉంటూంటారు. లండన్ కౌంటీ కౌన్సిల్ ఆధ్వర్యాన నిర్మించిన పోషణాలయాల భవనాలలో ఒకదానిలో ఆధునిక సౌకర్యాలన్నీ ఉన్నవి. ప్రత్యేక స్నానాల గదులు, స్నాన ఘట్టాలు- వాటిలోకి సులభంగా దిగడానికి మెట్లు, లిఫ్టులకు- నెమ్మదిగా వాటంతటవి మూసుకునే తలుపులు. గదులన్నింటిలో కాలింగ్ బెల్స్ భోజనాల గదిలో ఆధునిక సౌకర్యాలు. నలుగురు నలుగురు కూర్చుని భోజనం చేసేందుకు మేజాబల్లలు ఎదురుగా ఆహ్లాదం కలిగించే పచ్చిక బయలు.

ఈ భవనానికి ఎదురుగా ఎవరి పనులు వారు చేసుకో గలిగే వృద్ధుల కోసం పెద్ద భవనం, కాలాలంటే ఉమ్మడి వసతి గృహానికీ, భోజనానికీ, టెలివిజన్ చూసేందుకూ, పాటకచేరీలకూ వెళ్ళవచ్చు.

——నాన్సీ ఆలమ్

తుపాకీ కాల్పుల అభ్యాసం

హైద్రాబాద్, డిసెం 14

భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు, హైద్రాబాదు జిల్లా, మేడ్చల్ తాలూకాలోని అమీర్‌పేట రేంజీలలో 1960 డిసెంబరు, 20వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటలవరకు తుపాకీ కాల్పుల అభ్యాసం చేస్తుంది.

కాల్పులు జరిగే సమయంలో పశువులు, మనుష్యులు ఎవ్వరూ ప్రమాద ప్రాంతంలోనికి ప్రవేశించరాదు. రేంజీలలో సైనికాధికార్లు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేలిని తూటాలు ఏమైన కనిపిస్తే వాటిని తాకకూడదు అంతే గాకుండా వాటిదగ్గరికి కూడా వెళ్ళకూడదు. అటువంటి తూటాలు కనిపించినప్పుడు ఆ సంగతిని గ్రామాధికార్లకు తక్షణమే తెలియ జేయాలి.

కాల్పుల అభ్యాసముమూలముగా ఎవరయినా వ్యక్తులకు గానీ, ఆస్తులకుగాని ఏమయినా నష్టం సంభవిస్తే నష్టపరిహారం నిమిత్తమై, నష్టంకలిగిన తేదీనుంచి వారమురోజుల లోపుగా సైనికాధికార్ల వెంటవున్న రెవిన్యూ అధికారికి దరఖాస్తులు దాఖలు చేయాలి.

సరిహద్దు రేఖపై యీ దిగువ గ్రామాలు ఉన్నాయి:

అంతాయ్‌పల్లి, ఉప్పరపల్లి, బాబాగూడ, బొమ్రమనపేట, కీశర, పొన్నాల్, అడ్రిసపల్లి, యాదగిరిపల్లి, యాకూత్‌పూర్, కేశవాపూర్, అంతిరెడ్డిపల్లి, తిమ్మాయపల్లి, ధర్మారం.

గండిపర్సంపల్లి గ్రామాన్ని ఖాళీ చేయాలి.

——

కుటుంబనియంత్రణ దినోత్సవం

హైద్రాబాద్, డిసెం 14

జనాభా పెరుగుదల నిరోధనవంటి జాతీయసమస్యపై ప్రజాదృష్టిని కేంద్రీకరించే నిమిత్తం 1960 డిసెంబర్ 18వ తేదీ ఆదివారంనాడు దేశమంతటా కుటుంబనియంత్రణ దినోత్సవం ఆరుపబడుతుంది. మన దేశంలో జనాభా పెరుగుదల ప్రస్తుత విధంగానే కొనసాగినట్లయితే సుమారు 90 సంవత్సరాలలో దేశ జనాభా ఇప్పటికంటె రెట్టింపు అవుతుంది. పరిమితమయిన సభ్యులతో కుటుంబాలు సుఖప్రదంగా జీవించునట్లు చేయడమే కుటుంబనియంత్రణ కార్యక్రమ లక్ష్యం. ఈ కార్యక్రమం సాఫల్యం దేశంలోని కొన్ని లక్షల వివాహితులపై ఆధారపడి ఉంటుంది.

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి, శిశు ఆరోగ్య కేంద్రాలతోసహా అన్నివైద్య ఆరోగ్య కేంద్రాలలోనూ కుటుంబ నియంత్రణ ప్రక్రియలకు ప్రభుత్వము ఏర్పాట్లుచేసింది. అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులలోనూ, ప్రసూతి శాలలోనూ, కుటుంబ నియంత్రణ సంక్షేమ కేంద్రం (హైద్రాబాద్)లోను పైర్లయిజేషన్‌కు ఉచితంగా సౌకర్యములు కల్పించబడినవి

——

జిల్లా సెలక్షన్ కమిటీలు

అదనంగా ఇద్దరు సభ్యుల చేర్చే విధానంపై విమర్శ

హైద్రాబాద్, డిసెం 14

జిల్లా సెలక్షన్ కమిటీలకు వీనికి సంబంధించిన స్ట్రాచ్యూట్ నిబంధనలకు అతీతముగా ప్రభుత్వం ఇద్దరు సభ్యుల చేర్చేపద్ధతిని పార్లమెంటరీప్రతినిధివర్గ నాయకుడు రఘువీర్ సాహెవిమర్శించారు.

చట్టప్రకారం జిల్లా సెలక్షన్ కమిటీలందు ముగ్గురు సభ్యులు అనగా జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా కలక్టర్ పరిషత్ సభ్యుడు ఒకరు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీలకు మరో ఇద్దరు సభ్యుల కోఆప్టుచేసే అధికారాన్ని తీసుకున్నది.

... —

పారిశ్రామిక ఉద్యోగసవరణబిల్లు

కొత్తఢిల్లీ, డిసెం 14

లోకసభ నేడు పారిశ్రామిక ఉద్యోగ (స్థిరఉత్తర్వుల)సవరణబిల్లును ఆమోదించినది.

ఇది నూర్గురికన్నా తక్కువ పని వారలున్న పారిశ్రామికసంస్థలసక్రమ పరచేందుకు ఉద్దేశింపబడినది.

——

21 నేరాలకు వివిధ శిక్షలు

హైద్రాబాద్, డిసెం 14

బన్సిలాల్ పేట నివాసి గొల్ల నరసింహకు 21 కేసుల సందర్భంగా నగర మెజిస్ట్రేట్ శ్రీ వి. లక్ష్మారెడ్డిచే 6 నెలలనుండి ఒక సంవత్సరం వరకు శిక్షలు వేయబడినవి.

ఇతనివద్ద పోలీసులకు దొంగిలింపబడిన సైకిళ్ళు గడియారాలు రేడియో సెట్‌లు రు. 2వేల విలువగలవి లభించినవి.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయుటేమనగా బాలపురపు శాపురస్తుడగు నా అన్న బొమ్మిడాల కిష్టయ్యగారి తృతీయపుత్రుండగు చెన్నయ్యను దత్తు తీసుకొనుచున్నాను. మరియు నాతదనంతరము నా ఆస్తికి వారసుని చేసుకొనుచున్నాను గాన ఎవరికేని అభ్యంతర మున్నయెడల సదరు లేదినుండి వారము దినములలో క్రింది చిరునామాకు తెలుపగలరు. ఇట్లు

కందుకూరి లక్ష్మమ్మ
(మహారాజ్‌పేట)
C/o బొమ్మిడాల కిష్టయ్యసాహు
బాలాపురం, హైద్రాబాదు జిల్లా.

రేపు సా॥ 3-0 గం॥ ప్రారంభం

అశోక్ పిక్చర్స్

కల్పన

తాజ్‌మహల్ - సుల్తాన్‌పల్లి

సుభాష్ - ముషీరాబాద్

రాయల్‌లో నేడే ఆఖరి రోజు

—జగత్ విడుదల.

(Trupix)

న్యూయార్కు-పత్తి

న్యూయార్కు, డిశంబరు 9

ప్రారంభం	32	95
ముగింపు	32	88

21 వ సంయుక్త వారము
వి. వి. వి. యస్. యమ్. వారి

భక్త విజయ మార్కండేయ

శాయ్‌టాకీస్ బొల్లారం — **రీగల్** హైద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-0, 9-30.

రేపటి నుండి: జగత్-హైద్రాబాదు.

2వ వారం **క్రైహింద్**-సూర్యాపేట్ **ప్రైమ్**- నల్గొండ.

— అమర్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy MA. for the Golkond Publication Limitd At the Golkonda Printing Prees Hyderabad

రేపే మహత్తరమైన విడుదల

1. సింగపూర్ చిత్రములో ఇంపైన సంగీతము, విందోదమట్టములు గలవు. —టైమ్స్ ఆఫ్ ఇండియా.
2. నూతన పంథాలో సంగీతమును నడిపించిన శంకర్ జైకిషన్ యొక్క సంగీతమునువిని ఆనందించండి. —హిందూస్థాన్ టైమ్స్.
3. సాంప్రదాయ సిద్ధమైన నృత్యముల సమర్పించిన పద్మినియొక్క పైపుణ్యముచాటు చిత్రము. —భారత్ జ్యోతి.
4. చక్కని దర్శకత్వములో తయారు చేయబడిన ఉత్తమస్థాయి కథావస్తువు. —సన్‌డే స్టాండర్డు
5. శ్రావ్యమైన రెండు పాటలతో సింగపూర్ పట్టణమును దర్శించండి. —ఇన్ జు పీక్లీ.

ఈగిల్ ఫిలిమ్స్

సింగపూర్



తా॥ పద్మిణీపూర్, పద్మిని, మరియు మెనకె, శశికల, మదన్‌పురి కె. ఎన్. సింగ్, విలిన్, హెలెన్ మరియు ఆగ.

దర్శకత్వం: శక్తి సామంత్. — సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాదు. — **కృష్ణా** హైద్రాబాదు.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥

అలంకార్. సికింద్రాబాదు.

శుక్ర, శని 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఆదివారం 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥

రాయల్ మరియు అలంకార్‌లలో ప్రవేశరుసుము: రు. 3/-, 2-50, 2/-, 1-50, 1-00, 0-50,

కృష్ణాలో రు. 1-50, 1-20, 0-90, 0-70, 0-50.

రాయల్ మరియు అలంకార్ థియేటర్లలో ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్.

(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల

కన్వర్ కళామందిర్స్

దిల్ భీ తేరా హంభీ తేరే

తా: బాలరాజ్‌సహానీ, కుమ్‌కుమ్ & ఉషాకిరన్.

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

మనోహర్- సికింద్రాబాద్

(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

కొలచినవారి కొంగు బంగారంచేసే కనకదుర్గ ఆగ్రహానుగ్రహాల ప్రభావ ఫలితాలు తెలిపే మహోజ్జ్వల చిత్రకళ!

విశల్ ప్రొడక్షన్స్ వారి:

కనకదుర్గ పూజామహిమ

తా: కాంతారావు, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అన్నపూర్ణ, ఆదోనిలక్ష్మి.

నేడు మాత్రమే. **కమల్** చాదర్‌ఘాట్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

రాహత్ ముషీరాబాదు. — **చిత్ర** సికింద్రాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

(Nima) **లక్ష్మి** వరంగల్. —పూర్ణా రిలీజ్.